## సీనియర్ నేత మనీశ్ తివారీని పక్కన పెట్టిన కాంగ్రెస్!

వచ్చే ఏదాది ఎన్నికలకు సిద్ధం అవుతున్న పంజాబ్ కాంగ్రెస్ ఈ దిశగా కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల కమిటీల బాధ్యతలను పలువురు నేతలకు అప్పగించింది. అయితే, సీనియర్ నేత, ఎంపీ మనీశ్ తివారీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వకపోవడం రాష్ట్రంలో చర్చకు దారి తీసింది. ఈ విషయంపై మనీశ్ తివారీ ఎక్స్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. 'అసలు నైపుణ్యాలు ఉండటమే ఒక పెద్ద తప్పు లాగా ఉంది. జనాల అభద్రతా భావాలను తొలగించే మార్గం నాకు తెలిసుంటే బాగుండేది. కాంగ్రెస్ నాకు గత 45 ఏళ్లల్లో ఎన్నో అవకాశాలు ఇచ్చింది. నేను నా జీవితాన్ని పార్టీకి అంకితం చేశాను. కానీ జీవితంలో ఏది రాసిపెట్టి ఉందో అదే జరుగుతుంది' అని ఆయన ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. అయితే, మనీశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న చండీగఢ్ రాష్ట్రం పరిధిలోకి రాకపోవడంతో ఆయనకు ఎన్నికల బృందంలో చోటు దక్కలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

## వీబీ -జీ రామ్ జీ పథకంతో పేదల జీవన ప్రమాణాలు పెరుగుతాయి: సీఎం చంద్రబాబు

తిరుపతి జిల్లా : వికసిత్ భారత్ రోజ్‌గార్ పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ పథకం ఆయా గ్రామాల ముఖచిత్రం మారుస్తుందని పేర్కొన్నారు. ఈ పథకంతో పేదల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. తిరుపతి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముక్కువారిపల్లిలో వీబీ -జీ రామ్ జీ పథకానికి శ్రీకారం చుట్టారు. సీఎం చంద్రబాబుతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కూటమి హయాంలో ఏపీ అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు.

సంపుటి : 1 | సంచిక : 41 | జూలై 03 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

# అమరావతిలో రూ. 150 కోట్లతో మరో వరల్డ్ క్లాస్ ప్రాజెక్ట్!



రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన సరికొత్త స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ప్రాజెక్ట్ భారీ వ్యయంతో అత్యంత ఆధునికంగా రూపుదిద్దుకోబోతోంది. మొత్తం రూ.150 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే ఈ స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి సంబంధించిన పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా సన్నాహాలు చేస్తోంది. దీని శంకుస్థాపన కార్యక్రమాన్ని త్వరలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. 19.60 ఎకరాల విస్తీర్ణంలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ 19.60 ఎకరాల విస్తీర్ణంలో భారీ భూమిని కేటాయించింది. కేవలం ఒక లైబ్రరీ భవనానికే పరిమితం కాకుండా, ఈ ప్రాంగణంలోనే తెలుగు సాంస్కృతిక కేంద్రాన్ని కూడా నిర్మించనున్నారు. దీనితో పాటు మానవ వనరుల అభివృద్ధి సంస్థ భవనాన్ని కూడా ఇదే ప్రాంగణంలో అంతర్జాతీయ సౌకర్యాలతో సమగ్రంగా నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దుబాయ్ సంస్థ రూ.100 కోట్ల భారీ విరాళం ఈ ప్రతిష్టాత్మక లైబ్రరీకి అవసరమైన అత్యధిక నిధులను సమకూర్చడంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత భాగస్వామ్యం కీలక భూమిక పోషిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు కావలసిన రూ.150 కోట్ల వ్యయంలో ఏకంగా రూ.100 కోట్లను దుబాయ్‌కు చెందిన స్థిరాస్తి వ్యాపార సంస్థ 'శోభా గ్రూప్' విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చింది. మిగిలిన రూ.50 కోట్ల నిధులను ప్రైవేట్ దాతలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుండి సేకరిస్తారు. జీం5 అంతస్తుల భవనంగా స్టేట్ సెంట్రల్ లైబ్రరీ నూతనంగా నిర్మించనున్న ఈ స్టేట్ సెంట్రల్ లైబ్రరీని అత్యాధునిక మౌలిక వసతులతో కూడిన జీం5 అంతస్తుల భవనంగా తీర్చిదిద్దబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ చారిత్రక వారసత్వ సంపదను, ప్రత్యేక సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ అంతస్తుల నిర్మాణం సాగుతుంది. దాదాపు 10 లక్షలకు పైగా గ్రంథాలను ఇక్కడ పాఠకులకు అందుబాటులో ఉంచేల భారీ వ్యవస్థను సిద్ధం చేయనున్నారు. ఒకేసారి గరిష్ఠంగా 2,500 మంది పాఠకులు ప్రశాంతంగా కూర్చుని చదువుకునేలా అత్యాధునిక వసతులు కల్పిస్తున్నారు. సౌత్ ఇండియా టెంపుల్ రన్.. తక్కువధరకే ఐఆర్‌సీటీసి విమాన ప్యాకేజీ! దేశంలోనే అతిపెద్ద గ్రంథాలయాల్లో ఒకటిగా అమరావతి స్టేట్ సెంట్రల్ లైబ్రరీ దేశంలోనే అతిపెద్ద గ్రంథాలయాల్లో ఇది ఒకటిగా నిలవబోతోంది. గ్రంథాలయ భవన నిర్మాణ శైలి చారిత్రక పరిజ్ఞానాన్ని, స్థానిక ప్రాముఖ్యతను మేళవిస్తూ సాగుతుంది. భవన శోభను పెంచే నిమిత్తం 108 స్తంభాలను చారిత్రక ప్రాధాన్యం గల అమరావతి బౌద్ధ స్తూపాల ఆకృతిలో తీర్చిదిద్దుతున్నారు. అదే విధంగా లోపలి భాగంలో ఉండే మెట్లను సమున్నత చరిత్ర కలిగిన గుహల తరహాలో అంటే ఉండవల్లి గుహల ఆకృతిని గుర్తుకు తెచ్చేలా అత్యంత ఆకర్షణీయంగా రూపొందిస్తున్నారు. దీన్ని ఈ లైబ్రరీ భవనం ఒక విద్యా కేంద్రంగానే కాకుండా ఒక అద్భుత పర్యాటక ఆకర్షణగా కూడా కనువిందు చేయనుంది.

# పోలవరం....సౌందర్యాల గని



పోలవరం అంటే గుర్తుకు వచ్చేది ఒక ప్రాజెక్ట్ రూపం. అక్కడ గోదావరి నది నీటిని స్టోరేజ్ చేసి వివిధ ప్రాంతాలకు అవసరమైన సందర్భాలలో రిలీజ్ చేసే అతి పెద్ద జలనిధిగా చూస్తారు. అయితే పోలవరం అన్నది బహుళార్థ సాధక ప్రాజెక్ట్ అని పెద్దలు ఎపుడో చెప్పారు. పోలవరం ద్వారా సాగు తాగు నీరు మాత్రమే కాదు పారిశ్రామిక అవసరాలకు నీరు అందించడమే కాదు మరో కొత్త రూపంలో కూడా జనాలకు కళ్ళకు కట్టే విధంగా డిజైన్ చేసే పనిలో కూటమి ప్రభుత్వం భారీ కసరత్తు చేస్తోంది. దాంతో పోలవరం అంటే రానున్న రోజులలో సౌందర్య రాశిగా సోయగాల గనిగా పర్యాటక కేంద్రంగా మారనుంది అని అంటున్నారు. దిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ విషయంలో సరికొత్త ఆలోచనలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు ఏరియాలో గోదావరి ఔన్నత్యాన్ని చాటేలా మ్యూజియం ని తీసుకుని రావాలని అనుకుంటోంది. అదే విధంగా వాటర్ స్పోర్ట్స్, టెంపుల్ టూరిజం, రిసార్ట్స్ అలాగే హట్స్ వాటితో పాటు ఎమ్యూజ్మెంట్ పార్క్ లను కూడా భారీ ఎత్తున అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తోనిద్. పోలవరం బ్యూటిఫికేషన్ కు సంబందించి అధికారులు, ఆర్కిటెక్చర్స్ ఏజెన్సీ ప్రతినిధులతో ప్రభుత్వం ఈ మేరకు కీలక సమావేశం నిర్వహించింది. ఇక పోలవరం బ్యూటిఫికేషన్ కి సంబంధించి త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలన చేసి డిజైన్స్ ఫైనల్ చేస్తారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టు పరిధిలో 10 వేల ఏకరాలను లైడార్ సర్వే చేసి పోలవరాన్ని టూరిజం హబ్‌గా డిజైన్ చేసేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికను రూపొందించింది. పోలవరం రైట్, లెఫ్ట్ బ్యాంక్ లను కలుపుతూ అలాగే బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇక పోలవరం ప్రాజెక్ట్ కు ఏలూరు, కొవ్వూరు, రాజమండ్రిలను జాతీయ రహదారులతో అనుసంధానించేలా కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు నుండి పాపికొండలు మీదుగా భద్రాచలం వరకూ టూరిజం హబ్ గా మార్చేలా మాస్టర్ ప్లాన్ రెడీ అవుతోంది. దీనికి సంబంధించి నిప్పాన్ కోయి ఏజెన్సీ ఇచ్చిన పలు డిజైన్స్ ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలు ఒక కొలిక్కి వచ్చినట్లు అయితే పోలవరం అందాలను చూసేందుకు దేశంలోని విదేశాలలోని పర్యాటకులు అంతా తరలి వస్తారు. తద్వారా అదనపు ఆదాయం కూడా ప్రభుత్వానికి సమకూరుతుంది. అంతే కాదు పోలవరం ఖ్యాతి ప్రపంచం నలుమూలలకు విస్తరిస్తుంది. నిజానికి పోలవరం విషయంలో ఏపీకి జీవనాడిగా వరప్రదాయినిగానే ఇప్పటిదాకా అంతా చూశారు. కానీ ఇపుడు పర్యాటకం యాంగిల్ లో కూటమి ప్రభుత్వం చూస్తూ అభివృద్ధి చేయాలనుకోవడం మాత్రం కచ్చితంగా మంచి నిర్ణయంగా భావిస్తున్నారు. పోలవరం టూరిజం హబ్ గా మారితే వయ్యారి గోదారమ్మ అందాలను తనివి తీరా చూసి తరించే భాగ్యం మాత్రం అందరిదీ అవుతుంది. మరీ ముఖ్యంగా ప్రకృతి ప్రేమికులకు ఇది కేరాఫ్ అడ్రస్ అవుతుంది అని అంటున్నారు.

# తమిళనాడు సీఎం విజయ్ కు పరీక్ష పెడుతున్న కామ్రేడ్స్



నీతులు చెప్పటం.. సిద్ధాంతాలు వల్లెవేయటం.. దేశ ప్రయోజనాలకు తమకు మించిన మేధోమదనం మరెవరూ చేయరన్నట్లుగా బిల్డప్ ఇచ్చే రాజకీయ పార్టీల్లో వామపక్షాలు ముందు వరుసలో నిలుస్తాయి. వారు చెప్పే మాటలు.. వినిపించే వాదనల్ని చూసినప్పుడు వారి లాంటి ప్రోగెసివ్ థాట్ ప్రాసెస్ చాలా అవసరమన్న భావనకు గురవుతాం. ఎప్పుడైతే వారి ఏలుబడి సుదీర్ఘకాలం సాగిన రాష్ట్రాల ముఖచిత్రాన్ని.. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే వారి జీవన స్థితిగతులు.. రాష్ట్రాల డెవలప్ మెంట్ విషయంలోనూ.. మౌలిక వసతుల విషయంలోనూ.. ఉపాధి విషయంలోనూ వారెంతలా వెనుకబడి ఉన్నారో అర్థమవుతుంది. ఒకప్పుడు తమదైన ఉనికితో భారత రాజకీయాల్లో కీలకభూమిక పోషించిన వారు.. ఇప్పుడు ఉనికి కోసం పోరు చేయాల్సిన దుస్థితి. ఇక.. జెన్ జీలు అయితే.. వారినో రాజకీయ పక్షంగా చూసేందుకు.. గుర్తించేందుకు సైతం నో చెప్పేస్తున్నారు. ఇక.. వారి లిటరేచర్ ను చూస్తే.. వారు చెప్పే నీతులు ఆకాశంలో అన్నట్లుగా ఉంటే.. వాస్తవం మాత్రం పాత రాతి యుగాన్ని ఇప్పటికి దాటలేదు. అంతేనా.. మంచి బుద్ధులు రాకున్నా.. అర్థం లేని మాటలతో చేస్తున్న రాజకీయ తీరు కాస్త భిన్నంగానూ..మరింత కన్ఫ్యూజ్ చేసేలా ఉంటున్న పరిస్థితి. తమను తాము అప్డేట్ చేసుకునే విషయంలో ఇప్పుడే కాదు.. గడిచిన పాతికేళ్లలో ప్రత్యర్థుల ఆలోచనకు భిన్నంగా తమ ఇమేజ్ పెంచే అవకాశాల్ని వదిలేసి.. అర్థం పర్థం లేని కట్టుబాట్ల పేరుతో తమను తాము నియంత్రించుకుంటున్న పరిస్థితి. అందుకు తమిళనాడులో వామపక్షాలు వ్యవహరిస్తున్న తీరే అందుకు నిదర్శనంగా చెప్పాలి. తమిళనాడులో విజయ్ సర్కారు కొలువు తీరిన తర్వాత ఏర్పాటు చేసిన కూటమి మిత్రుల తొలి భేటీకి వామపక్షాలు హాజరుకాకుండా అందరిని ఆశ్చర్యానికి గురి చేశాయి. మొత్తం తమిళనాడు అసెంబ్లీలో 234 స్థానాలకు అధికార కూటమికి సభలో 126 మంది సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. అంటే.. అధికారంలో ఉండేందుకు 118 సీట్లు అవసరమైతే.. వామపక్షాలకు నాలుగు సీట్లు మాత్రమే ఉన్నాయి. ఒకవేళ ఇప్పటికిప్పుడు అధికార కూటమి నుంచి వైదొలిగినా.. ప్రభుత్వానికి ముంచుకొచ్చే ముప్పే లేదు. అలాంటప్పుడు కూటమి మిత్రుల తొలి భేటీకి ఎందుకు హాజరు కాలేదు? అన్నది ప్రశ్నగామారింది. దీనికి కామ్రేడ్స్ సమాధానం ఏమంటే.. తాము విజయ్ ప్రభుత్వానికి బయట నుంచే మద్దతు ఇస్తున్నాం, కాబట్టి బయట నుంచే మద్దతు పలుకుదామన్న మాటలకు తగ్గట్లే తమ చేతలు ఉంటాయన్న విషయాన్ని కామ్రేడ్స్ స్పష్టం చేశారని చెప్పాలి. ఈ తీరుతో కామ్రేడ్లు సాధించిందేంటి? అన్నది ప్రశ్న.ఇప్పుడు విజయ్ ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇస్తున్నామని చెప్పిన దానికి తగ్గట్లే.. ఆ విషయాన్ని అందరికి అర్థమయ్యేలా చేయాలన్నదే వామపక్షాల ఆలోచనగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వంలో బయట నుంచి మద్దతు ఇచ్చినా.. లోపల నుంచి మద్దతు ఇచ్చినా పెద్దగా వ్యత్యాసం లేదు. నిజానికి.. ప్రభుత్వపరంగా తప్పులు చేసినప్పుడు ఆ విషయాన్ని ఎత్తి చూపి ప్రభుత్వం నుంచి బయటకు రావటం వల్ల ప్రయోజనం ఉంటుంది. కానీ.. అలాంటిదేమీ చేయట్లేదు కామ్రేడ్లు. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి మిత్రపక్షాలతో కలిసి ముఖ్యమంత్రి విజయ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు గంట పాటు సాగిన ఈ భేటీలో పలు ఉమ్మడి నిర్ణయాలు తీసుకున్నారు. అన్నింటికంటే.. ముఖ్యమైనది స్థిరమైన ప్రభుత్వంగా వారు పేర్కొన్నారు. అదే సమయంలో ప్రభుత్వం చేపట్టాల్సిన అంశాలకు సంబంధించిన ప్రాధాన్యతల మీద చర్చ జరిగినట్లు చెబుతున్నారు. తమ కూటమి ప్రభుత్వానికి ఒక పేరు పెట్టుకోవాలని.. అధికార పార్టీకి.. మిత్రపక్షాలకు మధ్య సమన్వయం చేసేందుకు ఒకరిని నియమించుకోవాలన్న అంశంపైనా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇలాంటి కీలక భేటీల్లో పాల్గొనటం ద్వారా వామపక్షాలు ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపే ప్రయత్నం చేయొచ్చు. కానీ.. బయట నుంచి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న కారణంగా ఈ తరహా మీటింగ్ లకు తాము హాజరు కాలేమన్న మాట వారి నోట వినిపిస్తోంది. ఆసక్తికర అంశం ఏమంటే.. సమావేశం జరగటానికి కొన్ని గంటల ముందు ముఖ్యమంత్రి విజయ్ తో భేటీ అయిన పార్టీ రాష్ట్ర నేతలు.. పలు అంశాల మీద చర్చలు జరిపినట్లు చెబుతున్నారు. కీలక భేటీల్లో మిత్రపక్ష హోదాలో హాజరుకాని వామపక్ష పార్టీలు.. మీటింగ్ కు ముందు మాత్రం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవటం గమనార్హం. కీలకమైన భేటీల్లో వామపక్షాల పాత్ర లేని లోటు.. రాబోయే రోజుల్లో వారికే నష్టం వాటిల్లేలా చేస్తుందన్న మాట వినిపిస్తోంది. మరేం జరుగుతుందో చూడాలి.

# ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంపు

అమరావతి, జులై 2: పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగులకు సంబంధించిన పదవీ విరమణ వయసుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న 60 ఏళ్ల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గతంలో రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా సర్కార్ ఈరోజు(గురువారం) ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం 2022 జనవరి 1 నుంచి రిట్రోస్పెక్టివ్‌గా అమలు కానుంది. అలాగే, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందిన అర్హులైన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశం ఉంది. మళ్లీ జాబ్‌లో చేరే వరకు ఉన్న గ్యాప్ పీరియడ్‌కు జీతం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్యాప్ పీరియడ్‌ను సీనియారిటీ, ప్రమోషన్ల కోసం పరిగణనలోకి తీసుకోరని పేర్కొంది.

# గ్రామీణాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలుపుతాం





- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర సహకారం అపూర్వం
- దేశంలోనే నిధులు కేటాయింపులు ఆంధ్రప్రదేశ్ కు మూడో స్థానం
- గత ప్రభుత్వ హయాంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని మొదటి స్థానాన్ని తీసుకొచ్చాం
- 125 రోజులకు పని దినాలు పెంచడం ద్వారా గ్రామీణులకు ఉపాధి భరోసా
- అడిగిన వెంటనే కేంద్రాన్ని రాష్ట్రంలో ప్రారంభించడానికి అంగీకరించిన కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారికి కృతజ్ఞతలు
- వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ (వీబీ జీ రాంజీ) పథకం ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగించిన ఉప - ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

భవిష్యత్తు భారతదేశం కేవలం నగరాల అభివృద్ధిలోనే లేదు.. సంపన్నమైన, సమ్మిళిత అభివృద్ధి కలిగిన గ్రామాల్లో ఉంది. గ్రామీణ భారతానికి కొత్త శక్తినిచ్చేలా "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ" (వీబీజీరాంజీ) పథకం నూతనంగా సేవలు అందించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎనలేనిది. దేశంలో వి బి జి రామ్ జి నిధుల కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం తృతీయ స్థానం కల్పించడం కేంద్రం అందిస్తున్న సహకారానికి మచ్చుతునక అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో మొదలుపెట్టబోతున్న వి బి జి రామ్ జి పథకాన్ని గురువారం రైల్వే కోడూరు నియోజకవర్గం, ముక్కావారి పల్లెలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయ మంత్రులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు, కమలేష్ పాశ్వాన్ సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జాతీయస్థాయి కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం వేదిక కావడం ఆనందంగా ఉంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో శివరాజ్ సింగ్ చౌహాన్‌ని పథకాన్ని ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించాలని కోరిన వెంటనే ఒప్పుకున్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో గ్రామీణ భారతం కొత్తదశలోకి ప్రయాణించాలని, 2047 వికసిత్ భారత్ లో భారత దేశ గ్రామాలు అభివృద్ధితో కళకళలాడాలని కోరుకుంటున్నాను. నిజమైన సిరిసంపదలకు గ్రామీణ భారతదేశ మూలం కావాలని ఆకాంక్షిస్తున్నాను. గ్రామీణ భారత భవిష్యత్తుకు మిషన్ గా వీబీజీరాంజీ పథకం ఉపయోగపడుతుంది. గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా తెచ్చిన మార్పులు గ్రామాలకు ఆర్థిక ఊతం ఇస్తాయి. శ్రామికుల పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం ద్వారా అదనంగా 25 రోజులు ఉపాధి భరోసా లభిస్తుంది. దీని ద్వారా పల్లెల్లో ఆర్థిక వృద్ధి పెరుగుతుంది. పంటల సాగు సమయంలో రైతులకు కూలీల కొరత లేకుండా 60 రోజులపాటు పథకానికి విరామం ఇవ్వడం ద్వారా రైతులకు కూడా మేలు జరుగుతుంది. వి బి జి రాంజీ పథకంలో 2026- 27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ. 7,700 కోట్లను కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలుపుకొంటే రూ. 12,845 కోట్లను పథకానికి ఖర్చు చేయనున్నాం. ఇది భారతదేశంలోనే మూడవ అతిపెద్ద కేటాయింపు అని చెప్పొచ్చు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలకు సరికొత్త అభివృద్ధి అందుతుంది. ఆర్థికంగానూ గ్రామీణ ప్రాంతాల్లో శ్రామికులకు మేలు చేకూరుతుంది.

### రెండేళ్లలో గ్రామీణాభివృద్ధికి కొత్త బాటలు

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అంతే వేగంగా గ్రామీణ అభివృద్ధికి బాటలు వేసింది. గత రెండేళ్లలో ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకొని రూ. 16,695 కోట్లను వెచ్చించి ఎన్నో అద్భుతమైన ప్రజా ఉపయోగ పనులు చేశాం. పల్లె పండుగ ఒకటి, రెండు దశలలో భాగంగా 7 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 పశువుల నీటి తొట్టెలు, అడవి తల్లి బాట పథకంలో భాగంగా 1,373 గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణం, 1.66 లక్షల ఉద్యాన వన పంటల సాగు, 55 కోట్ల, 40 లక్షల పని దినాలను కల్పించాం. స్వచ్ఛ రథాల ద్వారా గ్రామీణ ఆంధ్రప్రదేశ్లో పారిశుధ్యం మెరుగుదలకు చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన మ్యాజిక్ డ్రెయిన్లు జాతీయస్థాయిలో రోల్ మోడల్ అయ్యాయి. మ్యాజిక్ డ్రైన్ ల వల్ల గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలైంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా రైతులకు అనువుగా ఉండేలా పదివేల కిలోమీటర్ల డొంక రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నాం. 15వేల కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్లు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం. 500 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మాణం చేస్తాం.

### ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలిపాం

రైల్వే కోడూరు నియోజకవర్గం మైసూరవారిపల్లెలో గ్రామ సభ నిర్వహించిన రోజే ఒకేసారి రాష్ట్రమంతటా 13,326 గ్రామపంచాయతీలకు గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తులకు ఏం కావాలో వారి దగ్గర నుంచి తీర్మానాలు చేయించి పనులు చేశాం. గ్రామీణ పాలనలో ఆదర్శంగా నిలుస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో 24వ స్థానంలో అట్టడుగున ఉన్న రాష్ట్రాన్ని 1వ స్థానానికి తీసుకువచ్చేలా పనిచేశాం. 2025లో జాతీయ పురస్కారాలను సాధించడంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచింది. అభివృద్ధి అంటే కేవలం పనులు చేయడమే కాదు ఆ పనులు చేసే శ్రామికుల జీవనానికి కూడా భరోసా అందించే కార్యక్రమం కావాలి.

# మీడియాను మంచికే వాడదాం

తునిమండలం చిక్కుళ్ళ అగ్రహారం నుండి జూన్ 6వ తేదీన 2 సం.ల పాప జ్ఞానేశ్వరి తప్పిపోయి మూడు వారాలు గడచినప్పటికీ పాప ఆచూకి తెలియలేదు. జ్ఞానేశ్వరి తప్పిపోవడం వెనుక కిడ్నాపర్ల హస్తం ఉందని కొందరు, కొండచిలువ మింగేసి వుంటుందని కొందరు, బావిలోనో, చెరువులోనే పడిపోయిందని కొందరు, చేతబడి చేసి వుంటారని కొందరు, కాదు కాదు తల్లిదండ్రులే చంపేసి వుంటారని మరి కొందరు ఇలా ఎవరికి వారు తమకు తోచిన ఊహాగానాలు చేస్తూ యూట్యూబ్‌లో పెడుతున్నారు. మరి కొందరైతే జ్ఞానేశ్వరి తల్లి అస్సలు ఏడవడం లేదని కామెంట్ చేస్తున్నారు. 2 సం.రాల పాప కనిపించకపోయిందంటే ఆ కన్నతల్లి, కంగారు పడకుండా, బాధపడకుండా ఎలా వుంటుంది. చిన్న పాప కదా దారి తప్పి ఎటో వెళ్ళి వుంటుంది దొరుకుతుంది అనే ఆశతో వుంటుంది. కానీ పాప కనిపించకపోవడంతో ఆ తల్లి టెన్షన్‌లో వుండి వుంటుంది. కొందరికైతే టెన్షన్‌లో ఏడుపు రాకపోవచ్చు. అంతే కాని తల్లికి బాధ లేదు, ఏడ్వడం లేదు అని అనడం సమంజసం కాదు. ఆ తల్లి 24 గం.లు ఏడుస్తూనే వుండాలా? ఎన్నో సంవత్సరాలు మనలో వున్న మన కుటుంబ సభ్యులు చనిపోతేనే మనం కాసేపో, కొన్ని గంటలో ఏడ్చి వూరుకుంటామే కాని రోజులు తరబడి ఏడుస్తూ వుండము కదా? జ్ఞాపకం వచ్చినపుడు బాధపడతాము. అంతే కాని రోజులు తరబడి ఎవ్వరూ బాధపడరు. అటువంటిది పాప తప్పిపోయింది. అంతే కాని చనిపోలేదు కదా? తప్పిపోయిన పాప ఈరోజు కాకపోతే రేపైనా వస్తుందేమో అనే ఆశ ఆ తల్లికి వుంటుంది కదా? ఏడిస్తేనే ప్రేమ వున్నట్లా? ఆ తల్లికి వుండే బాధ ఆ తల్లికి వుంటుంది. కొందరు బిగ్గరగా ఏడిస్తే, కొందరు నెమ్మదిగా ఏడుస్తారు, మరి కొందరు కుమిలి కుమిలి లోలోపల బాధపడతారు. అంతే కాని పాప తల్లి అస్సలు ఏడ్వడమే లేదు అనడం సరికాదు. ఇటువంటి పిచ్చి పిచ్చి కామెంట్స్ చేయకుండా చేతనైతే పాప ఆచూకి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే బావుంటుంది. పాప ఫోటో ముద్రించిన కరపత్రాలు జనావాసాలలోనికి చేరేటట్లు చేయాలి. ప్రభుత్వం పాప ఆచూకి తెలిపిన వారికి నజరానాగా లక్షరూపాయలు ఎలాను ప్రకటించింది కదా? ఊహాగానాలు మాని వీలైతే ఆ డబ్బును పొందేందుకు ప్రయత్నాలు చేస్తే మంచిది. గోరుచుట్టు మీద రోకలి పోటులా మన కామెంట్స్ వుండకూడదు. వీలైతే ఆ పాప తల్లికి ధైర్యం చెప్పేలా మీరు చేసే రీల్స్ వుండాలి. సోషల్ మీడియా ఒక్కోసారి పిచ్చి వాని చేతిలో మారిందా? అనే అనుమానం వస్తుంది. దుష్ప్రచారాలను మాని మంచిగా మీడియాను ఉపయోగించుకుంటే మంచిది. తొందరగా జ్ఞానేశ్వరి తల్లి ఒడికి చేరాలని, ఆ తల్లి శోకాన్ని తీర్చాలని కోరుకుందాం!



– గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

# టీడీపీ కార్యకర్తతో సామాజిక పింఛన్లు పంపిణీ చేయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరంజూలై 2 జి ఎస్ బి వార్త : టిడిపి కార్యకర్తతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సామాజిక పింఛన్లు పంపిణీ చేయించడం జరిగింది వివరాలే ఇ లా ఉన్నాయి. తిరుమల తిరుపతి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు.. కొత్తపల్లి గ్రామంలో.. పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కార్యకర్త 42వ బూత్ ఇంచార్జ్ ముని వెంకట్రావు..చే అర్హులైన వారందరికీ సక్రమంగా పింఛన్లు అందించడము జరిగింది. పింఛన్లు పంపిణీ చేయడం టిడిపి ప్రభుత్వలక్ష్యమని అర్హులైన వారందరికీ సక్రమంగా అందిస్తున్నామని దనికా పేద భేదం లేని వ్యక్తి మా నాయకుడు నెహ్రూ గారని అటువంటి వ్యక్తి మన నియోజకవర్గంలో ఉండడం జగంపేట నియోజకవర్గం ప్రజల అదృష్టమని ముని వెంకట్రావు అన్నారు..

# అడుగంటిన సూరంపాలెంప్రాజెక్టు జలాలు



గోకవరంజూలై 2 జి ఎస్ బి వార్త : వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా సూరంపాలెం రిజర్వాయర్లో భూగర్భ జలాలు అడగంటుతు న్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నుండి పోలవరం జిల్లాలోని రంప చోడవరం డివిజన్లోనిఏ జీన్స్ ప్రాంతంలోని గంగవరం మండలంలో సూరంపాలెం రిజర్వాయర్ ద్వారా గంగవరం గోకవరం కోరుకొండ మండలంలోని సుమారు 50 వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. అయితే పంటలు సాగు చేస్తున్నప్పటికీ రైతులు సిద్ధమైనప్పటికీ వర్షలు కురవకపోడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచ ర శీగా తయారైంది. ఇ రి గ్నే ష న్ అధికారులు తక్షణమే స్పందించి రిజర్వాయర్ లోనికి భూపతిపాలెం రిజర్వాయర్ ద్వారా సా గునీరు పంపిణీ చేయాలని రైతుల కోరుతున్నారు

# భారీగా పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు నేడు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.3,770 పెరిగి రూ. 1,44,550కి చేరింది. 22 క్యారెట్ల బంగారం రూ. 3,450 పెరిగి రూ 1,32,500గా ఉంది. కేజీ వెండి ధర రూ. 2,44,900 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. నగరాన్ని బట్టి ఈ రేట్లలో స్వల్ప మార్పులు ఉండొచ్చు.

# అల్లుకు పోతున్న ప్రమాదం...

### మాటిమాటికీ ఓల్టేజ్ సమస్యలు



సామర్లకోట, జూలై 2, జి ఎస్ బి వార్త : అడపాదడపా వర్షాలు... భారీ వర్షాలు పడుతున్నాయి... నేల పాదునెక్కడంతో పాదులు, లతలు వేగంగా ఎగబాకుతున్నాయి. చెట్లు, చామలు చిగురించి ఏపుగా పెరుగుతున్నాయి. అది ఇది అని చూడకుండా అవి ఏ ఆధారం దొరికితే దాని ద్వారా పైపైకి అల్లుకుపోతున్నాయి. అవి విద్యుత్ స్తంభాలు కావచ్చు, ట్రాన్స్ఫార్మర్లు కావచ్చు, మరి ఏ ఇతర నిర్మాణాలు కావచ్చు. అయితే వచ్చిన ఇబ్బందిగా ఇదే. ఇలా ఎగబాకుతున్న పాదులు, తీగలు విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను, విద్యుత్తు లైనులను కమ్మి వేయడంతో సామర్లకోట పట్టణంలో విద్యుత్ సరఫరా విషయంలో మాటిమాటికి లోపాలు తలెత్తుతున్నాయి. పట్టణ శివారు ప్రాంతాలు ఎక్కడ చూసినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో కొద్దిపాటి ఈదురు గాలులు సర్వసాధారణం. ఈ పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలను, లైన్లను పూర్తిగా కప్పేసిన తీగలు పాదుల కారణంగా వోల్టేజ్ విషయంలో విద్యుత్ సరఫరా లో తీవ్ర వ్యత్యాసాలు తలెత్తుతున్నాయి. సామర్లకోట పట్టణంలోని జి రాగంపేట రోడ్డులో ఉన్న జగనన్న కాలనీ పరిస్థితి ఈ విధంగానే ఉంది. మాటిమాటికి విద్యుత్ సరఫరా వోల్టేజ్ విషయంలో తేడాలు ఏర్పడి గృహాల్లోని విద్యుత్ సంబంధిత గృహపకరణాలు పాడవుతున్నాయంటూ అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం స్థానిక ప్రజలు మాట్లాడుతూ చిన్నపాటి గాలులు వీచినా ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజులు పాడై విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని చెబుతున్నారు. గృహంలో ఉన్న ఫ్యాన్లు, టీవీలు, ఏసీలు సామాన్లు కాలిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యల నుంచి బయటపడేందుకు ట్రాన్స్కో అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?

వర్షాకాలం ప్రారంభానికి ముందే విద్యుత్తు లైనులను ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి వాటిపైకి ఎక్కుతున్న పాదులను, ముళ్ళ పొదలను తొలగించే ఏర్పాటును ట్రాన్స్కో సిబ్బంది చేపట్టాల్సి ఉంది. ట్రీ కటింగ్, సబ్ స్టేషన్లో మెయింటినెన్స్ పేరుతో కనీసం వారానికి ఒకసారైనా సుమారు 5 గంటల పాటు విద్యుత్ సరఫరాను ఆయా ప్రాంతాల్లో ట్రాన్స్కో అధికారులు నిలిపి వేస్తున్న విషయం తెలిసిందే. అయితే దానికి తగిన ఫలితం ఉండటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణ శివారు ప్రాంతాలను సిబ్బంది పరిశీలించి ప్రమాదానికి అవకాశం ఉంటే మొలపదలు, పాదులను తొలగించే ఏర్పాటు చేసి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను అందించాల్సిన అవసరం ఉందని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

# గ్రామీణాభివృద్ధికి "వికసిత్ భారత్" తోడ్పాటు




సామర్లకోట, జూలై 2, జి ఎస్ బి వార్త : పచ్చని గ్రామాలే వికసిత్ భారత్ లక్ష్యం అని, ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్-- గ్రామీణ ఉపాధి, జీవనోపాధి హామీ (వీబీ-గ్రామ్-జీ) కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో "వికసిత్ భారత్-- 2047" లక్ష్య సాధనలో ప్రతి గ్రామం భాగస్వామి కావాలని, గ్రామాల స్వయం సమృద్ధి, పరిశుభ్రత, హరితహారం, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, ప్రజల భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని చినరాజప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ , మాజీ సర్పంచ్ చీకట్ల వెంకటేష్ , ఎంపీడీవో కె హిమ మహేశ్వరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్-జీ పథకాన్ని ఘనంగా ప్రారంభించిన - ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు




ఐ. పోలవరం జులై 02 ( జియస్ బి వార్త)ఐ. పోలవరం మండలం కొమరగిరి గ్రామంలో వీబీజీ రామ్-జీ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రామ్-జీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల వరకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ అనుకూల పనులకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపునిస్తూ, గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానం డిగ్రీ, జూనియర్ విద్యార్థులకు ప్రారంభమైన మధ్యాహ్న భోజన పథకం

### లాంఛనంగా ప్రారంభించిన ఈఓ చక్రధరరావు, పాలకమండలి సభ్యులు





అన్నవరం, (జి యస్ బి వార్త), జులై – 02 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న సత్యదేవ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఉచిత మధ్యాహ్న భోజన పథకం" గురువారం దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు,పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, కామర్సు చిరంజీవిరావు అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ శుభపరిణామాన్ని పురస్కరించుకొని జూనియర్, డిగ్రీ కళాశాల ప్రాంగణాలలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో దేవస్థానం ఈఓ చక్రధరరావు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. "చాలా మంది విద్యార్థినీ, విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి, గ్రామీణ నేపథ్యంలో ఇక్కడికి వచ్చి విద్యనభ్యసిస్తున్నారని, ఉదయాన్నే హడావిడిగా ఇండ్ల నుంచి బయలుదేరడం వల్ల చాలా మంది సరియైన భోజన సదుపాయం లేకుండానే చదువుకుంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అలా ఇబ్బంది పడుతూ చతదువుకునే విద్యార్థుల ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే స్వామివారి కృపతో ఈ మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. మద్యాహ్న భోజనానికి ఏటా రూ. 50 లక్షలు ఖర్చు దేవస్థానం విద్యాసంస్థల యందు విద్యనభ్యసించే విద్యార్థుల మద్యాహ్న భోజనానికి ఏటా రూ. 50 లక్షలు ఖర్చవుతుందన్నారు. దేవస్థానం హైస్కూల్ నందు 150 మంది విద్యార్థులకు ఇప్పటికే మద్యాహ్న భోజనం అందిస్తుండగా,ఇప్పుడు జూనియర్, డిగ్రీ కళాశాలలకు కలిపి సుమారు 600 మంది విద్యార్థులకు మద్యాహ్న భోజనం అందిస్తామన్నారు.విద్యార్థులందరూ ఎలాంటి సంకోచం లేకుండా ఈ సదుపాయాన్ని ప్రతిరోజూ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఈసందర్బంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ.. ప్రతీ ఒక్కరికీ "కళాశాల స్థాయి అనేది జీవితాన్ని నిర్దేశించే అత్యంత కీలకమైన దశ కాబట్టి అడుగులు జాగ్రత్తగా వెయ్యాలన్నారు.దేవస్థానం కల్పిస్తున్న ఈ వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఏకాగ్రతతో, కష్టపడి చదువుకుని,పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.మీ విజయాల ద్వారా సత్యదేవుని విద్యాసంస్థలకు, అన్నవరం దేవస్థానానికి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. విద్యార్థులు మద్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి సత్యదేవుని కృపతో నడిచే విద్యాసంస్థల నందలి విద్యార్థులు అన్ని రంగాలలోనూ చక్కగా రాణించాలని పాలకమండలి సభ్యులు పర్వత సురేష్ పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి ఈ మద్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుతో పాటు సమాజంలో మర్యాదపూర్వకంగా మెలగడం, పెద్దల పట్ల తగిన గౌరవం కలిగుండి, క్రమశిక్షణతో కూడిన మంచి నడవడికను అలవర్చుకోవాలన్నారు.అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులందరికీ ఈఓ చక్రధరరావు, పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, కామర్సు చిరంజీవి విద్యార్థులందరికీ భోజనంలో పులిహోర, సత్యదేవుని గోదుమనూక ప్రసాదంతో పాటు పప్పు, కూరలు, సాంబారు, మజ్జిగతో కూడిన భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఈ పథకం ప్రారంభం కావడం పట్ల డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక బృందం విద్యార్థినీ , విద్యార్థులు దేవస్థానం చైర్మన్ "ఐవి రోహిత్, ఈఓ చక్రధరరావు, పాలకమండలి సభ్యులకు" హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఈ భోజన వసతి ఎంతో మేలు చేస్తుందని, తమ యొక్క విద్యాభివృద్ధికి ఈ అవకాశం ఆక్సిజన్ గా పనిచేస్తుందని డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ వెంకట్, రామ్మోహన్, అన్నదాన విభాగం ఏఈఓ బలువు సత్య శ్రీనివాస్, బి ఎస్ ఎన్ రాజు,అధ్యాపకులు పొన్నాడ సూరిబాబు,సుంకర ప్రసాద్, బెక్కం శ్రీనివాస్,కొండారావు, కసిరెడ్డి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం మండలంలో 'వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ కార్యక్రమానికి శ్రీకారం

ఆత్రేయపురం ( జి ఎస్ బి వార్త జూలై 2 : భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (ఎదీ+-=ూవీ+)' కార్యక్రమాన్ని ఆత్రేయపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది మరియు ఉపాధి శ్రామికుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఆత్రేయపురం గ్రామములో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ ముదునూరి వెంకట రాజు, డిప్యూటీ ఎంపీడీఓ కె. రమేష్ బాబు, పరిపాలన అధికారి వి. రామ స్వరూప్, ఆత్రేయపురం పంచాయతీ కార్యదర్శి ఎం. ధనశేఖర్, ఏపీఓ చి. విజయరెడ్డి, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ (ఈసీ), ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది మరియు ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు, గ్రామీణ ఉపాధి కల్పన, జీవనోపాధి అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల బలోపేతం మరియు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఈ మిషన్ ఎంతగానో దోహదపడుతుందని అధికారులు వివరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు వీక్షించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ సిబ్బంది, మరియు ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.



## 18 రోజు కొనసాగుతున్న సత్యసాయి కార్మికుల సమ్మె ...



- అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని వైనం...
- ప్రజలకు ఈ ప్రాజెక్టు మూతపడిందా అనే అనుమానం...
- గుత్తేదారులు ఇవ్వడం ఈ ప్రాజెక్టు యొక్క శాపమా...
- దీనికి లేదా శాశ్వత పరిష్కారం ..
- కార్మికుల జీవితాల అయోమయం ..
- పట్టించుకోని ప్రభుత్వం
- మాటల్లో దాటుతున్న కోటలు

**ప్రాజెక్టుకు, సత్యసాయి బాబా ఆశయానికి పడ్డాయి బీటలు...**

**ప్రభుత్వం నిర్వహించాల్సిన ప్రాజెక్టులను కమిషన్ కోసం కాంట్రాక్టు - దోచుపెట్టడం సమంజసమేన...**

- నిత్యవసర పథకాల పైన నిర్లక్ష్యం ఇంత తగునా...

రాజమహేంద్రవరం జూలై 2 జి ఎస్ బి వార్త : రాజమహేంద్రవరం గ్రామీణ నీటి సరఫరా కార్యాలయం నందు కొనసాగుతున్న శ్రీ సత్య సాయి త్రాగునీటి పథకం కార్మికులు సమ్మె కొనసాగించడం సాధించడం జరుగుతుంది. ఎనిమిది రోజులు గడుస్తున్న కాంట్రాక్టర్ టీ వి వి సత్యనారాయణ , జి వి వి రావు (దొరబాబు) స్పందించకపోవడం దారుణమని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిల్లులు లేటవుతుంద అనే కారణంతో కాంట్రాక్టర్ మెయింటినెన్స్ చేయకపోవడం వల్ల ప్రాజెక్టు నిర్వీర్యం అయిందని అలాంటి కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని కార్మికుల డిమాండ్ చేశారు. ఏడు నెల జీతాలు వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించకపోవడం వల్ల ఆరోగ్య భీమా కోల్పోతున్నామని వాపోయారు. ఈ పథకానికి ౹ాడవీ ఆపరేషన్ అండ్ మెయిన్టనెన్స్ సపరేట్ చేసి నెల నెలా జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు. ఆప్కోస్ ద్వారా అయినా నెల నెలా జీతాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరుచున్నారు, లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని తెలియజేశారు. తూర్పు సత్య సాయి ప్రాజెక్ట్ పై సవతి ప్రేమ చూపిస్తున్నారని మిగతా జిల్లాల ప్రాజెక్టులకు విడుదల చేస్తున్న నిధులు ఆర్థిక శాఖ మంత్రి , తూర్పుగోదావరి జిల్లాకు నిధులు విడుదల చేయట్లేదని దానివల్ల మరింత దారుణమైన పరిస్థితిలోకి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం పరిచారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకానికి శాశ్వత పరిష్కారం చూపిస్తూ నిర్ణయం తీసుకోవాలని కార్మికుల కోరారు. కాంట్రాక్టర్ల దోపిడీ నుంచి తప్పించి ప్రభుత్వమే నిర్వహించేలా వికాస ద్వారా జీతాలను చెల్లించేలా చూడాలని ఎన్డీఏ ఓటమి ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నారు. మొన్న మాట మంతి కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రులు అయినటువంటి పవన్ కళ్యాణ్కు కార్మికుల గోడు వినపడలేదా, కనబడలేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

## జడ్పీ సీఈఓ కి వినతి పత్రం సమర్పించిన "ఎన్ టి ఏ" సభ్యులు



ఏలూరు స్థానిక నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ కె.భీమేశ్వరరావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యమైన అంశాలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంలోనే మాట్లాడుతూ ఉపాధ్యాయుల పీఫ్ లోన్లు,రిటైర్డ్ ఉపాధ్యాయుల ఫైనల్ పేమెంట్ త్వరితగతిన పూర్తయ్యేలా విజ్ఞప్తి చేశారు.ఇటీవల జడ్పీ కార్యాలయ సిబ్బంది సెన్సెస్ డ్యూటీ లో నిమగ్నమై ఉండటం వలన,పి ఫ్ లోన్ల కోసం అప్లై చేసుకున్న అనేక మంది ఉపాధ్యాయుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించి,పెండింగ్‌లో ఉన్న అన్ని పిఎఫ్ లోన్ అప్లికేషన్స్ త్వరితగతిన ప్రాసెస్ చేసి సి ఫ్ ఎం స్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగాఇటీవల పదవీ విరమణ పొందిన అనేక మంది ఉపాధ్యాయుల ఫైనల్ పేమెంట్ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో,తక్షణమే వాటి ఆడిట్ పూర్తి చేసి సి ఫ్ ఎం స్ కు పంపేలా విజ్ఞప్తి చేశారు.ఈ అంశాల పట్ల డిప్యూటీ సీఈఓ వారు సానుకూలంగా స్పందించి,సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మణిపూరి రాంబాబు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భూక్యా రాము,ఉపాధ్యాయులు ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వసతులతో సంత చెరువు పార్కు అభివృద్ధి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ సిటీ జూలై 2 జి ఎస్ బి వార్త : కాకినాడ నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు గాను, ఆధునిక వసతులతో సంత చెరువు పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు. గురువారం ఉదయం 'మార్నింగ్ విజిట్'లో భాగంగా ఆయన నగరపాలక సంస్థ (మున్సిపల్) అధికారులతో కలిసి సంత చెరువు పార్కును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ.. కాకినాడ నగరంలోని మున్సిపల్ పార్కులను ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అందులో భాగంగానే సుమారు రూ. 90 లక్షల వ్యయంతో సంత చెరువు పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. నగరవాసులకు మెరుగైన వసతులు, వాకింగ్ ట్రాక్లు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.?ఈ పరిశీలన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులతో పాటు కూటమి నాయకులు బంగారు సత్యనారాయణ, చింతలపూడి రవి, పొంగా బుజ్జి, అమలకంటి బలరాం, రెడ్డనం సత్తిబాబు, కోడూరు కుమారస్వామి, కంచి బద్రి తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు పెద్దపీట.. ఆరోగ్యానికి భరోసా:

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




కాకినాడ సిటీ, జూలై 2 జి ఎస్ బి వార్త : పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడంతో పాటు వారి ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. గురువారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా మంజూరైన సుమారు రూ. 7 లక్షల విలువైన చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. కష్టసమయంలో తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బోనెపల్లి శ్రీనివాస్, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, జొన్నాడ వెంకటరమణ, నిద్రబింగి సత్తిబాబు, రాళ్లపూడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం:

### 49, 50వ డివిజన్లలో మున్సిపల్ కమిషనర్ పర్యటన



కాకినాడ సిటీ జూలై 2 జి ఎస్ బి వార్త : నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నగరంలోని 49, 50వ డివిజన్లలో ఆయన పర్యటించి, స్థానిక సమస్యలను స్వయంగా పరిశీలించారు. సామాజిక మరుగుదొడ్లు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, కైలాస భూమి నిర్వహణ వంటి పలు అంశాలపై అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.?పరిశుభ్రతకు ప్రాధాన్యం: డివిజన్లలోని సామాజిక మరుగుదొడ్లను పరిశీలించిన కమిషనర్, వాటి నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. అలాగే కైలాస భూమిలో పెరిగిన కలుపు మొక్కలను వెంటనే తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. తాగునీటి లీకేజీల నివారణ: పర్యటనలో భాగంగా రెండు చోట్ల తాగునీటి పైప్‌లైన్ లీకేజీలను కమిషనర్ స్వయంగా గుర్తించారు. నీటి వృథాను అరికట్టేందుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలతో కమిషనర్ నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు దృష్టికి తీసుకురాగా, అత్యవసరంగా స్పందించి వాటికి మరమ్మతులు చేయించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వేగంగా పరిష్కరించే అవకాశం లభిస్తుందన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లోనూ ఇలాంటి పర్యటనలు కొనసాగుతాయని, ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.?ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, ఉద్యానవన శాఖ సిబ్బంది నాగరాజు, సచివాలయ సిబ్బంది మరియు మాజీ కార్పొరేటర్ పలివెల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లను ఘనంగా సత్కరించిన సుబ్బమ్మ దేవి స్కూల్ పూర్వ విద్యార్థులు



ఏలూరు స్థానిక శ్రీమతి ఈదర సుబ్బమ్మ దేవి నగర కొన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్స్ డే పురస్కరించుకొని ఎన్నో క్లబ్బులు,స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా సమాజసేవే పరమావధిగా భావించి హోదా,ప్రాంతీయ,వర్ణ,వర్గ వయోబేదాలకు తావివ్వకుండా అందరికీ ఆరోగ్యకరమైన సేవలను అందించి తమ వంతు పూర్తి సహాయ,సహకారాలు అందించిన డాక్టర్ ఎం.పార్థసారథి,డాక్టర్ కె.రమేష్ డాక్టర్ కె.వందన డాక్టర్లను శ్రీమతి ఈదర సుబ్బమ్మ దేవి నగర కొన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో దుస్సాల్వా కప్పి,జ్ఞాపకం అందించి ఘనంగా సత్కరించారు.ఈ నేపథ్యంలో సంఘం సభ్యులు మాట్లాడుతూ వైద్యవృత్తి అనేది కేవలం ఒక ఉద్యోగం కాదని అదొక పవిత్రమైన బాధ్యత అని సమాజానికి ఆరోగ్యాన్ని ఆనందాన్ని పంచే ప్రతి వైద్యునికి మనసారా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.హేమ సుందర రావు,ఉపాధ్యక్షులు నగర కంటి ప్రసాద్,కె.శ్రీనివాసరావు,కార్యదర్శి తుమ్మ రాంబాబు జాయింట్ కార్యదర్శులు ఎం ప్రశాంత్,పి ప్రసాదు,ట్రెజరస్ బి.వి.ప్రసాద్,కె.మహేష్,మెంబర్స్ ఎస్.సాంబశివరావు,సయ్యద్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే - దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం జులై 02 ( జియస్ బి వార్త) ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన ముమ్మిడివరం శాసనసభ్యులు ప్రభుత్వం దాట్ల బుచ్చిబాబు చేతుల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది గ్రామంలో మొత్తం 355 మంది రైతులకు కాను 293 పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఎన్నికలలో వాగ్దానం చేసినట్టుగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి రైతులకి మేలు చేసిన ప్రభుత్వాన్ని గతంలో పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మని ముద్రించి రైతులకి పంపిణీ చేయడం జరిగిందని నేడు కూటమి ప్రభుత్వం రాజముద్రలతో ఎక్కడ తప్పులు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే చదివే రాళ్లపై జగన్ బొమ్మను తీసుకొని 750 కోట్ల రూపాయలు ప్రజా ధనమును దుర్వినియోగం చేసిందని నేడు 80% పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని మిగిలినవి కూడా త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ అభివృద్ధి రెండు కల్లులా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అటు కేంద్ర ప్రభుత్వం సహకారంతో పవన్ కళ్యాణ్ గారి సహకారంతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,ఎమ్మార్వో తాడి సుభాష్, డిప్యుటీ తహసీల్దార్,గొల్లపల్లి ధర్మారావు,గుద్దటి జమి చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్, దంగేటి శ్రీను, మహాదశ శ్రీరామమూర్తి, మహాదశ లక్ష్మీనారాయణ, మహాదశ సత్తిబాబు, మహాదశ ఆంజనేయులు,రేఖడి రాంబాబు, చప్పిడి వరప్రసాద్, నక్క సతీష్, పాల్గొన్నారు

## ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు ఆధ్వర్యంలో వి బి జి రాంజీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్)




ముమ్మిడివరం జులై 02 ( జియస్ బి వార్త) ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లిలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు ఆధ్వర్యంలో వి బి జి రాంజీ( వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్) ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన ఈ పథకం పనిని ప్రారంభించడం జరిగిందని అలాగే శ్రామికుల డైలీ వేతనం కేంద్ర ప్రభుత్వం పెంచడం జరిగిందని దొరబాబు అన్నారు ఈ కార్యక్రమంలో యాళ్ల ఉదయ్, సఖిలే వెంకటేశ్వరావు,

## మహాసేన రాజేష్ సంచలన వ్యాఖ్యలు

### : "జడ శ్రావణ్ కుమార్, రావణ్ వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులు"



కాకినాడ సిటీ జూలై 2 జి ఎస్ బి వార్త : దళితులను కుల, మత వివాదాలకు వాడుకుంటూ సమాజంలో వారికి చెడ్డపేరు తీసుకురావద్దని టీడీపీ రాష్ట్ర నాయకుడు సరిపెల్ల 'మహాసేన' రాజేష్ హితవు పలికారు. గురువారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్జిగా పనిచేశానని చెప్పుకునే జడ శ్రావణ్ కుమార్, యూట్యూబర్ రావణ్ ఇద్దరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి (వైసీపీ) పెయిడ్ ఆర్టిస్టులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.?ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి దళితుల మధ్య, కులమతాల పేరుతో వివాదాలు సృష్టించేందుకు కొందరు పెయిడ్ ఆర్టిస్టులను రంగంలోకి దించారని, వారిలో జడ శ్రావణ్ కుమార్ ముఖ్యుడని విమర్శించారు. దీనికి సంబంధించి వారు రహస్యంగా మాట్లాడుకున్న ఒక వీడియోను రాజేష్ ఈ సందర్భంగా బయటపెట్టారు. జడ శ్రావణ్ కుమార్ గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని కలిసి 5 అసెంబ్లీ సీట్లు, ప్రతి నియోజకవర్గానికి రూ. 5 కోట్ల చొప్పున డిమాండ్ చేశారని రాజేష్ వెల్లడించారు. అందుకు చంద్రబాబు నిరాకరించడంతోనే, ఇప్పుడు కక్షగట్టి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై విమర్శలు చేస్తూ వైసీపీకి అనుకూలంగా మద్దతు పలుకుతున్నారని ఆరోపించారు. శ్రావణ్ కుమార్ ఒక పార్టీ స్థాపించి సీఎం లేదా ఎమ్మెల్యే అవుతానని చెబితే బాగుంటుందని, కానీ నేరుగా డిప్యూటీ సీఎం అవుతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దళితులు, క్రైస్తవుల సమస్యల పేరుతో సమావేశాలు పెట్టి కూటమి నాయకులను టార్గెట్ చేయడం మానుకోవాలని, ధైర్యముంటే నేరుగా వైసీపీతో పొత్తు పెట్టుకుని విమర్శలు చేయాలని సవాల్ విసిరారు.

గత రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో దళితులపై ఎమ్మెల్యేలు గానీ, ఇతర ప్రజాప్రతినిధులు గానీ ఎక్కడైనా దాడులు చేశారా? అని రాజేష్ ప్రశ్నించారు. అలాంటి సంఘటనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సవాల్ విసిరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వీరిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పలివెల రవి అనంత కుమార్, పిల్లి శివకుమార్, పోలిపల్లి జగన్, బత్తుల ఉమాదేవి, తామాడి సుచరిత తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు

హైదరాబాద్, జులై 2: దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు ఛేదించారు. వైద్య సామగ్రి, మెడిసిన్ రవాణా పేరుతో గుట్టుచప్పుడు కాకుండా పక్కదారి పట్టిస్తున్న ఒక పెద్ద ముఠా ఉనికిని పోలీసులు గుర్తించారు. ఈ ముఠా జార్ఖండ్ కేంద్రంగా పనిచేస్తూ దేశంలోని వివిధ ప్రాంతాలకు గంజాయిని చేరవేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ నెట్‌వర్క్‌పై నిఘా పెట్టిన హెచ్-న్యూ పోలీసులు.. జార్ఖండ్‌కు చెందిన ప్రధాన నిందితుడు రాహుల్‌ను అరెస్టు చేశారు. నిందితులు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు మెడిసిన్ బాక్సుల పేరుతో కొరియర్, ఇతర రవాణా మార్గాల ద్వారా గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ ముఠా కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని పలు ఇతర రాష్ట్రాల్లో విస్తృతంగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడి అరెస్ట్‌తో ఈ అంతరాష్ట్ర ముఠాకు సంబంధించిన మరికొంత మంది కీలక సభ్యుల వివరాలను రాబట్టేందుకు పోలీసులు విచారణను మరింత వేగవంతం చేశారు.

## గ్రామీణ వికాసానికి "వికసిత్ భారత్" దోహదం

### మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ



అన్నవరం, (జి యస్ బి వార్త), జులై – 02. గ్రామీణ వికాసానికి "వికసిత్ భారత్ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని శంఖవరం మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం అన్నవరంలో "వికసిత్ భారత్ రోజ్ గార్ మరియు అజీవికా మిషన్" (విబిజి –రామ్ – జీ) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పచ్చని గ్రామాలే వికసిత్ భారత్ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్––గ్రామీణ ఉపాధి, జీవనోపాధి హామీ కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో "వికసిత్ భారత్––2047" లక్ష్య సాధనలో ప్రతి గ్రామం భాగస్వామి కావాలని, గ్రామాల స్వయం సమృద్ధి, పరిశుభ్రత, హరిత హారం, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని బొమ్మిడి సత్యనారాయణ స్పష్టం చేసారు. ఉపాధి పథకం మహిళా కూలీల సమక్షంలో ప్రారంభించిన ప్రారంభించిన ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ మెరపల నరసయ్య,బందారు రాంబాబు,పలివెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు స్పందించిన అధికారులు

### కొత్తపల్లి పంచాయతీ కార్యాలయంలో డీఎల్పీఓ విచారణ




గోకవరం జూలై 2 జిఎస్బి వార్త : గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని మంచినీటి కోనేరు ప్రాంతం ఆక్రమణకు గురైందని, ఆ ప్రాంతాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, కొత్తపల్లి గ్రామానికి చెందిన కూటమి మహిళా నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (పీజీఆర్ఎస్) ప్రజా పరిష్కార వేదికలో ఆమె ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎల్పీఓ నాగ లత సంబంధిత శాఖ అధికారులు కొత్తపల్లి పంచాయతీ కార్యాలయానికి చేరుకుని సంబంధిత అంశంపై విచారణ చేపట్టారు. అనంతరం కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి తో పాటు సంబంధిత మండల అధికారుల ద్వారా వివరాలు సేకరించి.. రెండు మూడు రోజులలో నివేదిక సమర్పిస్తాము అంటూ చల్లా రాజ్యలక్ష్మి కి అధికారులు తెలియజేయడం జరిగింది...

## మావిగన్, మా విధానం గన్ కల్చర్ పేరుతో జగన్ రాక్షస పాలనకు తెరలేపే కుట్ర

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఫైర్"



జగ్గంపేట, జూలై 2 జి ఎస్ బి వార్త : రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు

జగ్గంపేటజూలై 2జి స్ బి వార్త : "మావిగన్" కొత్త డ్రామా: అమరావతిని పార్లమెంట్, రాష్ట్రపతి రాజధానిగా ప్రకటిస్తే, జగన్ మళ్లీ "మావిగన్" పేరుతో గన్ కల్చర్ తీసుకొస్తానని బెదిరిస్తున్నాడు. ఇది రాష్ట్రాన్ని అరాచకంలోకి నెట్టే కుట్ర. రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధత చేయటం జరిగిందని ఇది మార్చుడం జరగదని నెహ్రూ అన్నారు. 3 రాజధానులకు 11 సీట్లే గతి: 2024 ఎన్నికల్లో 3 రాజధానుల నినాదంతో ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇప్పటికైనా జగన్ గుణపాఠం నేర్చుకోలేదు.

– 23 లక్షల కోట్ల అభివృద్ధి కనపడదా: చంద్రబాబు 23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాడు. విశాఖ గూగుల్ డేటా సెంటర్, నక్కపల్లి స్టీల్ ప్లాంట్, కాకినాడ గ్రీన్ ఎనర్జీ సెంటర్ కళ్లకు కనపడటం లేదా. అబద్ధాలు మాట్లాడటం మానుకో.

– న్యాయం జం రాక్షస పాలన: సాయి కృష్ణ మృతిపై సీఎం వెంటనే సిట్ వేసి, సీఐ, పోలీసులను సస్పెండ్ చేసి జైలుకు పంపాడు. జగన్ పాలనలో మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను చంపిన వారికి ప్రమోషన్లు ఇచ్చారు. అచ్చెన్నాయుడు అక్రమ అరెస్ట్, చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్‌కు మంత్రి పదవి. ఇదేనా నీ న్యాయం.

– మోసగాళ్లకే మోసగాడు జగన్: గురివింద తన కింద నలుపు చూడనట్లు, 5 ఏళ్ల రాక్షస పాలన జగన్‌కు కనపడదు. రాజశేఖర్ రెడ్డిని చూసైనా, చంద్రబాబు పాలన చూసైనా విషయ పరిజ్ఞానం తెచ్చుకో.

– సీఎం కావడం కలే: నువ్వు మళ్లీ సీఎం కాలేవు. కనీసం పార్టీ అధ్యక్షుడిగా పార్టీని నడపాలన్నా ఈ విమర్శలు గుర్తుంచుకో.

జగన్ "మావిగన్" నినాదం రాష్ట్రానికి ప్రమాదకరం. ప్రజలు గన్ కల్చర్ కాదు, డెవలప్‌మెంట్ కల్చర్ కోరుకుంటున్నారు అని జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు.

## రిజిస్ట్రేషన్ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖరుల భారీ నిరసన!



కాకినాడ సిటీ జూలై 2 జి ఎస్ బి వార్త : రిజిస్ట్రేషన్ల వ్యవస్థను ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ ఆలోచనను వ్యతిరేకిస్తూ కాకినాడలో దస్తావేజు లేఖరులు (డాక్యుమెంట్ రైటర్స్) ఆందోళన బాట పట్టారు. దస్తావేజు లేఖరుల సంఘం ఆధ్వర్యంలో కాకినాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలనే నమ్ముకుని కాకినాడ పరిసర ప్రాంతాల్లో వేలాది మంది దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, డిటిపి ఆపరేటర్లు జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టే రిజిస్ట్రేషన్ల శాఖను ప్రైవేట్ సంస్థలకు లేదా థర్డ్ పార్టీ ఏజెన్సీలకు అప్పగించే ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. సామాన్యులపై భారంతో పాటు రికార్డుల భద్రతకు ముప్పు ప్రైవేటీకరణ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ లేఖరులు పలు కీలక అంశాలను లేవనెత్తారు. ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్తే సేవా రుసుములు విపరీతంగా పెరిగి, సామాన్యుడు భూమి కొనాలన్నా, అమ్మాలన్నా అదనపు భారం పడుతుంది. డేటా భద్రతకు ముప్పు: అత్యంత కీలకమైన భూముల రికార్డులు, ప్రజల వ్యక్తిగత దస్తావేజుల డేటా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే అక్రమాలు జరిగే అవకాశం ఉ ంది. వెనక్కి తగ్గకపోతే జిల్లావ్యాప్తంగా బంద్ హెచ్చరిక నిరసన అనంతరం దస్తావేజు లేఖరులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కాకినాడ జిల్లావ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల బంద్ మరియు నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బికె మోహన్ రావు, బి జె ప్రసాద్, సిహెచ్ గోవింద్, జి శ్రీనివాసరావుతో పాటు దస్తావేజు లేఖరులు, డిటిపి ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి :

### అదనపు కమిషనర్ కేటీ సుధాకర్



కాకినాడ, జూలై 2 జి ఎస్ బి వార్త : కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సమగ్ర ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) కే.టి. సుధాకర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలోని 52, 64, 128, 131, 153, 175, 208, 195 పోలింగ్ బూత్‌ల పరిధిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియలో నమోదు శాతం తక్కువగా ఉండటాన్ని గుర్తించిన ఈఆర్ఓ, నేరుగా ఆయా కేంద్రాలను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. బీఎల్ఓలు మొబైల్ ఫోన్ల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించి, సాంకేతిక అంశాలపై వారికి అవగాహన కల్పించారు. డేటా నమోదులో తప్పులు లేకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు నాణ్యతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే సిబ్బందికి మరింత సాంకేతిక సహాయం అందించాలని స్పష్టం చేశారు.?ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ), డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ గోవిందరాజులు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేసిన – ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ఐ. పోలవరం జులై 02 ( జియస్ బి వార్త) గాడిలంక గ్రామంలో 293 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసిన ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు

ముమ్మిడివరం, జూలై 2: కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ–సర్వే కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు గారు హాజరై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా 293 మంది రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ... రైతుల భూ హక్కులకు శాశ్వత భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రీ–సర్వే ప్రక్రియలో అనేక తప్పిదాలు చోటుచేసుకోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రీ–సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పాసుపుస్తకాలు భవిష్యత్తులో భూ హక్కుల నిర్ధారణకు కీలక ఆధారాలుగా నిలుస్తాయని తెలిపారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకాల కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉ ండేదని, ప్రస్తుతం ప్రభుత్వం గ్రామాలకే సేవలను చేరువ చేస్తూ రైతులకు సులభంగా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి రైతుకు చట్టబద్ధమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దరఖాస్తు అందజేసిన రాజానగరం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి...



కోరుకొండ జూలై 2 జి ఎస్ బి వార్త) : దేశంలో ఏ రాజకీయ నాయకుడూ తీసుకోని వినూత్న నిర్ణయం. (గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పదవుల కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపు. రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి, జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి గురువారం రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని హుకుంపేట జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం, కమిటీల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా తన అప్లికేషన్‌ను రాజమండ్రి పార్లమెంట్ అబ్జర్వర్ కొటికలపూడి గోవింద్ రావు కి అందజేశారు ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి గారు మాట్లాడుతూ "జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నీతి, నిజాయితీతో పేద ప్రజలకు, సమాజానికి సేవ చేయాలనుకునే సామాన్య కార్యకర్తలను సైతం ఉన్నతమైన నాయకులుగా ఎదిగించాలనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇలాంటి గొప్ప ఆశయం, ఆలోచన రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ, మరే ఇతర రాజకీయ నాయకుడికీ రాలేదు. సామాన్య కార్యకర్తలను నాయకులుగా మార్చేందుకు, ఆసక్తి గలవారు గ్రామ కమిటీ, మండల కమిటీ, జిల్లా కమిటీ లేదా రాష్ట్ర కమిటీలలో తమకు నచ్చిన, అర్హత గల హోదా కోసం దరఖాస్తు చేసుకోవాలని మన అధినేత పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఈ రోజు నేను నా దరఖాస్తును సమర్పించాను. క్షేత్రస్థాయి కార్యకర్తలకు ఇంతటి అద్భుతమైన అవకాశం కల్పించిన జనసేనాని పవన్ కళ్యాణ్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమకు నచ్చిన హోదా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసైనికులు మరియు నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్రాక్షారామ మార్కెట్ దుకాణదారులకు ఫైర్ సేఫ్టీ అందజేస్తా ....... డేగల నాగేంద్ర



కాజులూరు ద్రాక్షారామ (జి ఎస్ బి వార్త) జులై 2 : ద్రాక్షారామం మార్కెట్ లో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాద బాధితులను గురువారం జనసేన యువనేత ఎన్నారై డాక్టర్ డేగల నాగేంద్ర పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ తాను దుబాయిలో ఉండగా విషయం తెలిసి మనస్సు చలించిపోయిందని తన వారికి కష్టం రావడం దుఃఖాన్ని కలిగించిందని వారి కి ఏదో విధంగా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని సంకల్పంతో ఏదో చిరు సహాయం తన వంతుగా చేస్తున్నానని అన్నారు .అగ్ని ప్రమాద బాధితులకు తను అండగా ఉంటారని హామీ ఇవ్వడమే కాకుండా ఆర్థికంగా తాను ప్రకటించిన 3 లక్షల రూపాయలను త్వరలోనే అందజేస్తానని ప్రకటించారు రైతులకు వ్యాపారస్తులకు ఎటువంటి కష్టం వచ్చినా ఆయన ముందుంటానని భరోసా ఇచ్చారు అదేవిధంగా నూతనంగా నిర్మించబోయే షాపులలో ప్రతి ఒక్కరికి ఫైర్ సేఫ్టీ కల్పించేందుకు కిట్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ కూరగాయల మార్కెట్ అధ్యక్షులు అల్లం సుబ్బారావు మిర్చి మసాలా షాపుల అధ్యక్షులు గుండుబోగుల విజయ భాస్కర్ దునే రామ్మోహన్రావు అడపా రాంప్రసాద్ పబ్బినీడి వాసు పడాల వెంకటకృష్ణ రెడ్డి యాళ్ల లక్ష్మణ్ సాదా స్వరూప్ యాళ్ల శేఖర్ యాళ్ల సుధీర్ పలువురు జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## కూటమి నాయకులతో సమావేశమైన "బిఎల్వోలు"

### "సర్" ప్రక్రియను పరిశీలించిన నాయకులు



అన్నవరం, (జి యస్ బి వార్త), జులై – 02 : ఓటరు నమోదు ప్రక్రియ,అన్ని పోలింగ్ స్టేషన్ లలో ఓట్ల వెరిఫికేషన్ తదితర అంశాలపై చర్చించి,అవగాహన కల్పనకై కూటమి నాయకులు, బిఎల్వోలు, రెవెన్యూ అధికారులు గురువారం అన్నవరం గ్రామ సచివాలయం.2 నందు సమావేశమయ్యారు. ఇందులో గ్రామ సచివాలయం ఉద్యోగులు అంగన్వాడీ యానిమేటర్లు, ఆశ వర్కర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు. అన్నవరం గ్రామంలో అన్ని పోలింగ్ స్టేషన్ల మీద ఉద్యోగులందరూ అన్ని పోలింగ్ బూతుల్లో ఓటు వెరిఫికేషన్ ప్రక్రియ సక్రమంగా జరపాలని శంఖవరం మండలం మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ అధికారులకు సూచించారు.మండల పరిధిలో జరుగుతున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి ప్రక్రియను ఈసందర్భంగా బొమ్మిడి సత్యనారాయణ పరిశీలించారు. బీఎల్వో లు పంపిణీ చేస్తున్న ఈ పత్రాల పంపిణీని ఆయన నేరుగా పరిశీలించారు. గృహ సముదాల్లోకి వెళ్లి స్వయంగా ఓటర్లతో మాట్లాడి ఎన్యూమరేషన్ పత్రాలపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్లు, బీఎల్వోలు తో మాట్లాడి ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీ, ఓటర్ల దగ్గర నుంచి తిరిగి పత్రాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ వంటి అంశాలను ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన మేరకు జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ "సర్" ప్రక్రియను అత్యంత నిస్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు . ఈ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన గడువులోగా "సర్" ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నాయకులు మెరపల నరసయ్య, మద్దు వీరబాబు, పలివెల సతీష్, బిఎల్వోలు, విఆర్వోలు,ఆశ వర్కర్లు,అంగన్వాడీ యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## సత్తా చాటుతున్న యువ భామలు!








టాలీవుడ్ పరిశ్రమలో ప్రతిభకు కొదవ లేదు. మారుతున్న కాలంతో పాటు యువ నటీమణులు కూడా సరికొత్త ఉత్సాహంతో దూసుకుపోతున్నారు. కయాదు లోహర్, మమిత బైజు, ప్రీతి ముకుందన్ వంటి యువ భామలు నటనతో, గ్లామర్‌తో ప్రేక్షకులను అలరిస్తూ కెరీర్‌లో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఒకప్పుడు కొత్త హీరోయిన్లకు అవకాశాలు దక్కడం ఎంత కష్టమో? ఇప్పుడు వారికి అవకాశాల వరద పారడం అంతే ఆశ్చర్యకరంగా మారింది. ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సింది కయాదు లోహర్ గురించి. నాని నటిస్తో భారీ చిత్రం -ది పారడైస్- లో అవకాశం దక్కించుకోవడం అమ్మడి కెరీర్‌లో పెద్ద మలుపు. ఈ ప్రాజెక్టే కాకుండా కయాదు మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంది. అమ్మడు స్క్రీన్ ప్రెజెన్స్‌తో, నటనలోని సహజత్వంతో దర్శకుల దృష్టిని ఆకర్షించడంలో సొగసరి సక్సెస్ అయ్యింది. రాబోయే కాలంలో ఈ భామ స్టార్ హీరోయిన్ రేంజ్‌కు వెళ్లడం ఖాయమని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మలయాళ చిత్ర పరిశ్రమ నుండి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మమిత బైజు కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. క్యూట్ లుక్స్, నటనలోని పరిణతితో తెలుగు , తమిళ భాషల్లో మంచి ప్రాజెక్ట్‌లను సొంతం చేసుకుంటోంది. పాత్ర ఏదైనా అందులో? ఒదిగిపోవడానికి అమ్మడు చూపే ఆసక్తి వరుస అవకాశాలను తెచ్చిపెడుతోంది. మల్టీ-లింగ్వువల్ సినిమాల్లో మెరుస్తూ తనదైన మార్కును వేస్తోంది. ప్రీతి ముకుందన్ కూడా విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులకు దగ్గరవుతోంది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా కథకు ప్రాముఖ్యత ఉన్న చిత్రాలను ఎంచుకోవడం కెరీర్‌కు బాగా కలిసొస్తోంది. తెలుగు, తమిళ భాషల్లో ఆమెకున్న క్రేజ్ అంతకంతకు రెట్టింపు అవుతోంది. నటనతో దర్శకుల వద్ద నటిగా మంచి పేరు తెచ్చుకుంటోంది. దీంతో స్టార్ హీరోల సరసన నటించే అవకాశాలు సులభమవుతున్నాయి. ఈ భామలు అందాల తారలుగానే కాకుండా పర్ఫార్మెన్స్ ఓరియంటెడ్ పాత్రల వైపు మొగ్గు చూపడం విశేషం. పరిశ్రమలో ఒక స్థాయికి చేరుకోవాలంటే కేవలం గ్లామర్ ఉంటే సరిపోదని నటనలో వైవిధ్యం ఉండాలని యువ భామలు భావిస్తున్నారు. దీంతో ప్రయోగాలకు సిద్ధపడే కొత్త దర్శకులు వీరికి ప్రాధాన్య తనిస్తూ కథలను రాస్తున్నారు. ఇది యువ హీరోయిన్ల కెరీర్‌కు ఎంతో దోహదపడుతోంది. మొత్తంగా టాలీవుడ్ భవిష్యత్తు యువ భామల చేతుల్లోనే ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. తమ అంకితభావం, నైపుణ్యంతో వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ అగ్రస్థానాన్ని చేరుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇలాంటి కొత్త టాలెంట్ వల్లే పరిశ్రమకు కొత్త కళ వస్తోంది. ప్రతిభ గల నటీమణులను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు . మరి ఈ కొత్త తరం భామలు ఏ స్థాయికి ఎదుగుతారో వేచి చూడాలి.

## 2026 డిసెంబర్ - కొత్త బ్లాక్‌బస్టర్ సీజన్!








గత కొన్నేళ్లుగా టాలీవుడ్‌లో ఓ ఆసక్తికరమైన ధోరణి కనిపిస్తోంది. ఒకప్పుడు వేసవి కాలం .. పండుగ సీజన్లకు మాత్రమే పరిమితమైన భారీ వసూళ్లు ఇప్పుడు డిసెంబర్ నెలలో కూడా సాధ్యమవుతున్నాయని పరిశ్రమ నమ్ముతోంది. -పుష్ప: ది రైజ్-, -యానిమల్-, -సలార్- లాంటి చిత్రాలు డిసెంబర్ నెలలో విడుదలై బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడంతో డిసెంబర్ ఇప్పుడు నిర్మాతల మొదటి ఎంపికగా మారుతోంది. బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లకు డిసెంబర్ కొత్త కేరాఫ్ అడ్రస్ గా అవతరిస్తోంది. ఈ సక్సెస్ సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ 2026 డిసెంబర్ అత్యంత రసవత్తరంగా మారబోతోంది. స్టార్ హీరోల సినిమాలు ఒకే సమయంలో రావడంతో ఈ ఏడాది చివరి నెల బాక్సాఫీస్ వద్ద భారీ పోటీని చూడబోతోంది. ఇప్పటికే కొన్ని సినిమాలు విడుదల తేదీలను ఖరారు చేసుకోగా మరికొన్ని సర్దుబాట్ల దిశగా పయనిస్తున్నాయి. ప్రేక్షకులు ఈ డిసెంబర్‌ను సినీ పండుగ గా జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో విజయ్ దేవరకొండ నటిస్తోన్న భారీ చిత్రం -రౌడీ జనార్ధన- డిసెంబర్ బరిలో నిలవనుంది. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ లో స్టార్ పవర్‌కు ప్రధాన ఆకర్షణ కానుంది. అలాగే బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ చిత్రం కూడా డిసెంబర్ విడుదల కోసం లాక్ అయ్యింది. టాలీవుడ్ - బాలీవుడ్ తారల మధ్య ఈ పోరు పాన్-ఇండియా స్థాయిలో చర్చనీయాంశమవుతోంది. ప్రభాస్ అభిమానులకు మరో శుభవార్త ఏమిటంటే? ఆయన నటిస్తోన్న -ఫౌజీ- కూడా డిసెంబర్ 3న విడుదలయ్యే అవకాశం ఉందని వార్తలొస్తున్నాయి. ప్రభాస్ నుంచి రాబోయే ప్రతి సినిమాకు భారీ హైప్ ఉండటం, దానికి తోడు డిసెంబర్ సెంటిమెంట్ కలిసి రావడంతో -ఫౌజీ-పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒకవేళ ఈ సినిమా డిసెంబర్ మొదటి వారంలో వస్తే డిసెంబర్ నెల మొత్తం థియేటర్ల వద్ద కలెక్షన్ల వర్షం కురవడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంతమంది అగ్ర కథానాయకుల చిత్రాలు ఒకే నెలలో విడుదల కావడం వల్ల థియేటర్ల కేటాయింపు, అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో ఆసక్తికరమైన పోటీ తప్పదు. నిర్మాతలు తమ చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురా వడానికి ప్లానింగ్ చేసుకుంటున్న తీరు బాక్సాఫీస్ వద్ద వ్యాపార అవకాశాలను మరింత పెంచుతోంది. వినోదాన్ని పంచడానికి భారీ చిత్రాలు వరుసకట్టడం ప్రేక్షకులకు మంచి విందు లాంటిదని చెప్పొచ్చు. రిలీజ్ లు అన్ని సవ్యంగా జరిగితే గనుక 2026 డిసెంబర్ భారతీయ సినీ రంగంలో మరో మైలురాయిగా నిలవనుంది. వసూళ్ల పరంగానే కాకుండా కంటెంట్ , మేకింగ్ పరంగా కూడా ఈ చిత్రాలు సత్తా చాటుతాయని ఆశించొచ్చు. మరి డిసెంబర్ అనే మాంత్రిక పదం బాక్సాఫీస్‌కు ఎంత వరకు కలిసొస్తుందో? చూడాలి.

## సింప్లిసిటీనే బ్యూటీ... అమైరా దస్తూర్ ఎలిగెంట్ లుక్ వైరల్!



ఫిలిం ఇండ్రస్ట్రీలో మూడు భాషల్లో సినిమాలు చేస్తూ, తన టాలెంట్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాల తార అమైరా దస్తూర్. నటనతోనే కాకుండా తన అదిరిపోయే ఫ్యాషన్ సెన్స్‌తో కూడా ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఆమె సాంప్రదాయ లుక్‌లో చేసిన ఒక సాఫ్ట్ అండ్ క్లాసిక్ ఫొటోషూట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మోడరన్ డ్రెస్సుల్లోనే కాకుండా ట్రెడిషనల్ చీరకట్టులోనూ ఆమె అందం నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటూ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. లావెండర్ ఆర్గాంజా శారీలో మెరిసిన భామ: ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో అమైరా దస్తూర్ 'హౌస్ ఆఫ్ సుహి' ఫ్యాషన్ బ్రాండ్‌కు చెందిన లైట్ లావెండర్ కలర్ ఆర్గాంజా శారీ కట్టుకుంది. ఇక ఎంతో సున్నితంగా, సింపుల్ మిర్రర్ వర్క్ డిజైన్‌తో ఉన్న ఈ పారదర్శక చీరలో ఆమె చాలా ఎలిగెంట్‌గా కనిపిస్తోంది. భారీ డిజైన్లు లేకుండా ఎంతో సింపుల్‌గా ఉన్నా.. ఆమె రాయల్ లుక్ మాత్రం అందరినీ కట్టిపడేస్తోంది. పర్ఫెక్ట్ మ్యాచ్.. స్లీవ్‌లెస్ బ్లౌజ్ మరియు గాజులు: ఈ లైట్ కలర్ చీరకు కాంట్రాస్ట్‌గా ఉండేలా ఐమైరా డీప్ పర్పుల్ కలర్ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌ను మ్యాచ్ చేసింది. ఈ కలర్ కాంబినేషన్ ఆమె లుక్‌ను మరింతగా ఎలివేట్ చేసింది. ఇక దీనికి తోడు చేతులకు వేసుకున్న మ్యాచింగ్ పర్పుల్ కలర్ గాజులు ఆ లుక్‌కు పర్ఫెక్ట్ ట్రెడిషనల్ టచ్ ఇచ్చాయి. ఆభరణాల విషయంలో కూడా ఎక్కువ హడావుడి లేకుండా కేవలం ఆక్సిడైజ్డ్ జుంకాలు మాత్రమే పెట్టుకుంది. అన్ని భాషల్లోనూ అదరగొడుతున్న అమైరా: అమైరా దస్తూర్ కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా విభిన్నమైన క్యారెక్టర్స్ చేస్తూ దూసుకుపోతోంది. క్రైమ్ డ్రామా సిరీస్ 'బంబాయి మేరి జాన్', తమిళ థ్రిల్లర్ 'బఘీరా' లలో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు, పంజాబీ రొమాంటిక్ డ్రామా 'ఫుర్తీలా' తో రీజనల్ మార్కెట్‌లోనూ హిట్ కొట్టింది. నటిగానే కాకుండా తన సొంత ఫ్యాషన్ వెంచర్స్‌తో బిజినెస్ ఉమన్‌గానూ రాణిస్తోంది. ప్రస్తుతం అమైరా దస్తూర్ నెట్‌ఫ్లిక్స్ లో రాబోతున్న మోస్ట్ అవేటెడ్ మల్టీస్టారర్ కామెడీ డ్రామా 'చుంబక్' సినిమాలో నటిస్తోంది. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్ తో ఓటీటీలో మరో పెద్ద సక్సెస్ అందుకోవాలని చూస్తోంది. ఒకవైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు ఇలాంటి లవ్లీ ఫొటోషూట్స్‌తో సోషల్ మీడియాలో తన ఫాలోయింగ్‌ను భారీగా పెంచుకుంటోంది. అటు మోడరన్ లుక్స్, ఇటు ట్రెడిషనల్ స్టైల్.. ఏదైనా సరే అమైరా దస్తూర్ చాలా ఈజీగా క్యారీ చేయగలదని ఈ ఫొటోలతో మరోసారి ప్రూవ్ అయ్యింది. ఇక సింప్లిసిటీనే అసలైన బ్యూటీ అని నిరూపిస్తున్న ఈ లావెండర్ శారీ లుక్ ఇప్పుడున్న యంగ్ గర్ల్స్‌కు ఒక పర్ఫెక్ట్ ఫ్యాషన్ ఇన్స్పిరేషన్ అని చెప్పొచ్చు.



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Aadhaar E-Sign for SIR Forms Stoke Voter Concerns




Hyderabad: Online enumeration form registrations in Telangana have crossed one lakh, even as concerns persist over mandatory e-sign and Aadhaar authentication requirements in online voter registration and mapping. The issue centres on the Election Commission of India's stated position that Aadhaar is only an identity document and not proof of citizenship, domicile or date of birth. The Commission has earlier maintained that Aadhaar alone cannot determine voter eligibility or citizenship.

Concerns have been raised about whether Aadhaar-based e-authentication should become a basis for rejection, delay or non-processing of applications. Speaking to Deccan Chronicle, M.A. Mujeeb Ayyub, founder of ADALAH – Access to Justice Network, said, "If a person is otherwise capable of establishing identity, residence, family lineage, and legacy electoral linkage through alternative documentary evidence and field verification, the objective of electoral verification can be achieved without making Aadhaar E-Authentication compulsory."

He said excessive reliance upon rigid Aadhaar-based demographic matching may unintentionally result in exclusionary consequences against genuine electors who have long-standing electoral history and valid supporting records. Recalling the voter exclusion caused by Aadhaar-voter ID linkage, tech researcher and digital privacy advocate Srinivas Kodali fears that Aadhaar linking may result in genuine voters losing their votes in the ongoing SIR exercise in Telangana.

"In 2015, the Office of the CEO of Telangana & AP, which was still combined, deleted 40 lakh voters in Telangana alone based on Aadhaar-Voter ID linking, which was stopped by the Supreme Court. During the 2018 Telangana Assembly polls, lakhs of people could not vote. But all of this is out of public memory," he said. The office of chief electoral officer C. Sudharshan Reddy has received representations seeking removal of mandatory e-Sign and Aadhaar linking for online registrations.

P. Rajesh Kumar, chairman of the PCC Election Commission Coordination Committee, in a representation, sought alternative verification methods, including submission of scanned self-attested documents such as passports or proof of age and residence. "Currently, the online enumeration process mandates an e-Sign, which frequently requires active Aadhaar linkage. This mandate is creating a major bottleneck, effectively disenfranchising a large number of eligible voters," says Rajesh. He also pointed out that, under prevailing guidelines, submitting or linking an Aadhaar number is voluntary, even in hard copy, and not mandatory for voter registration. "Forcing an online system architecture that makes e-Sign mandatory directly contradicts this principle. It inadvertently makes Aadhaar a prerequisite for completing the online form. Many NRI voters maintain valid Indian passports but do not possess an active Aadhaar card, or their registered mobile numbers are not linked to receive the necessary OTPs while residing abroad," Rajesh underlined.

ERO directs speedy distribution of enumeration forms Electoral registration officer Narayan Amit on Wednesday directed officials to complete the distribution of enumeration forms under the Special Intensive Revision (SIR) of electoral rolls within the stipulated timeframe. During field visits, he instructed officials to accelerate the pace of work, intensify field-level efforts and ensure effective inter-departmental coordination for the successful implementation of SIR-2026. Election observer Jaya Chandra Reddy, assistant electoral registration officers (AEROs) and the BLO Supervisor were also present during the inspection.

## Customs Question Dulquer Salman Again in Bhutan Vehicle Smuggling Case



Actor Dulquer Salman was questioned by Customs in connection with the alleged smuggling of luxury vehicles from Bhutan to evade taxes. Officials have also identified four more vehicles linked to the actor and have directed him to submit additional documents. Dulquer appeared before the Customs Preventive Wing at its Kochi office on Tuesday, where he was questioned for several hours as part of the investigation. The questioning focused on four vehicles owned by the actor that were earlier seized under Operation Numkhor. Investigators sought details about the purchase of the vehicles, including from whom they were bought, the mode of purchase, and the financial transactions involved. According to reports, Dulquer told officials that he had purchased the vehicles through legal channels and was unaware that they had allegedly been brought into India from Bhutan. He also stated that he had already submitted the relevant vehicle documents to Customs. Officials have now asked the actor to produce additional records, and he is expected to be questioned again as the investigation continues.

## Relief for Consumers: Commercial LPG, Jet Fuel, and Fuel Prices Slashed As Global Pressures Ease



New Delhi: Soaring fuel prices in India are all set to fall soon as oil marketing companies (OMCs) on Wednesday started reducing prices for commercial LPG and jet fuel or aviation turbine fuel (ATF) for domestic carriers due to significant improvements of supply side, while domestic LPG rates remained unchanged amid easing West Asia conflict. With the reduction of both commercial LPG and ATF prices, it is expected that food bills across all eating joints and air travels in the country are set to be cheaper in the coming days. Providing a big relief to small business houses like restaurants, hotels and others alike, OMCs have significantly cut the price of 19-kg commercial LPG cylinders, by Rs 183.50, effective from Wednesday.

After the reduction, now the retail price of LPG in Delhi stands at Rs 2,930 per cylinder. Besides, OMCs have also lowered the price of the 5-kg free trade LPG (FTL) cylinder by Rs 13. Following the revision, the retail price of a 5-kg FTL cylinder in Delhi now stands at Rs 808.50. Similarly, the ATF prices for domestic carriers have been slashed by Rs 5 per litre to Rs 110 per litre from Rs 115 per litre, industry sources said on Wednesday.

As far as the commercial LPG prices are concerned, this marks the first price cut for 19-kg cylinders this year, while the prices for domestic 14.2-kg LPG cylinders were left unchanged at Rs 942. The price drop is attributed to easing global crude oil prices following a ceasefire extension between the US and Iran, impacting key shipping routes. For jet fuel prices, the government introduced an ATF price stabilisation scheme last month, under which participating airlines could buy jet fuel at a fixed price of Rs 115 per litre for up to three years. Airlines that do not opt for the scheme continue to pay prevailing market rates.

Under the mechanism, if benchmark ATF prices rise above the base rate of Rs 86.32 per litre which is equivalent to a retail price of Rs 115 per litre after airport charges, oil company margins and applicable taxes, the government will provide interest-free advances to oil marketing companies to bridge the difference. Meanwhile, the sources also said that India's largest private fuel retailer, Nayara Energy on Wednesday also announced a significant reduction in petrol and diesel prices across its network of more than 7,000 fuel stations in the country. "Petrol prices have been cut by Rs 5 per litre and diesel by Rs 3 per litre across its nationwide retail network, becoming the first fuel retailer in more than two years to reduce pump prices as easing tensions in the Middle East pushed international crude oil prices lower," the source said. The move follows a decline in global crude prices after concerns over supply disruptions eased with the de-escalation of hostilities in West Asia and the reopening of a key maritime route. Nayara had been among the first retailers to raise fuel prices after the outbreak of the Iran conflict. On March 26, it increased petrol prices by Rs 5 per litre and diesel by Rs 3 per litre.

## Seth To Build Tech-Enabled Future-Ready Army




The new Indian Army chief Gen. Dhiraj Seth on Wednesday asserted that the Indian Army is a combat-ready and battle-hardened force, fully prepared and capable of meeting every challenge in the operational domain. Gen. Seth laid emphasis on the Army's modernisation and the plan to build a technology-enabled, future-ready force. "I assure every citizen of the country that the Indian Army is, and will always remain, fully prepared to protect the sovereignty, territorial integrity and national interests of our nation," Gen. Seth said after the ceremonial Guard of Honour at the South Block Lawns. The Army chief laid out his strategy under the acronym "VIJAY" to build a technology-enabled, future-ready force that is fully empowered and capable of operating across multiple domains. "To respond effectively to the evolving security environment, we must take forward modernisation of the Army with renewed energy and firm resolve," he said. Elaborating on "VIJAY", the Chief of the Army Staff stated that "V" stands for vigilance, with a continued focus on maintaining constant alertness along the borders and against emerging threats while ensuring a high level of operational readiness. "I" stands for innovation and transformation, with emphasis on innovation in doctrine, technology and capability development, in line with the changing character of warfare.

The Army chief stated that "J" stands for jointness and integration, highlighting the need for complete synergy and coordination with the Air Force and the Navy. He underlined that national security is not limited to military strength alone but requires military-civil fusion and a whole-of-nation approach. This integrated approach, he said, will also contribute to nation-building and the national goal of Viksit Bharat 2047. Referring to "A" for "Aatmanirbharta", Gen. Seth said that the Army will continue to strengthen indigenous capabilities and technologies, with the larger aim of "winning our wars with indigenous solutions". Explaining "Y" as "yodha first", he said that from the Agniveer to the senior-most veteran, every soldier is a yodha and the greatest strength of the Indian Army. Enhancing the technological threshold and training standards of soldiers, along with the welfare, empowerment and professional growth of veterans and Veer Naris, will remain among his foremost priorities. "I firmly believe that the mantra of 'JAI' (jointness, Aatmanirbharta and innovation), given by the Prime Minister for the armed forces, forms the foundation of my priorities under the acronym 'VIJAY' and will guide us towards success. Therefore, my guiding motto will be 'JAI se VIJAY'," said the Army chief. Gen. Seth also paid his respects to General Upendra Dwivedi and all former Chiefs of the Army staff, acknowledging their vision and leadership in shaping the Indian Army into a strong, resilient and trusted force.

# గ్రామీణ ప్రాంతాలకు లయన్స్ సేవలు విస్తరించాలి

**డాక్టర్ బాదం బాలకృష్ణ**




కాకినాడ, (జిఎస్ బి వార్త ) సేవే పరమార్ధంగా ఆవిర్భవించిన లయన్స్ క్లబ్ సేవలను గ్రామస్థాయికి మరింత విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందని లయన్స్ మాజీ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక రమణయ్యపేట లయన్స్ క్లబ్ మల్టీ సర్వీసెస్ సెంటర్లో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని గుర్తించి ఆదుకోవడం లయన్స్ లక్ష్యమని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఏవై శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ చేస్తున్న సేవలకు అవసరమైతే తమ ప్రభుత్వ శాఖ ద్వారా సేవలను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. నూతన అధ్యక్షులు సిహెచ్ నాగేంద్ర గాంధీ, కార్యదర్శి కొప్పర్తి సాయికృష్ణ, కోశాధికారి వడ్డాది నాగిని తదితర సభ్యులచే బాదం బాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పేదలకు బియ్యం, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ ప్రాంతీయ మాజీ చైర్మన్ ప్రభుదాస్, జి.వి. కృష్ణ ప్రసాద్, వడ్డాది మూర్తి, ఇంద్రగంటి శ్రీనివాస్, అడబాల రత్న ప్రసాద్, గరికిపర్తి ఓం నమశ్శివాయ. బుద్ధరాజు సత్యనారాయణ రాజు, వి. మురార్జీ, చేబ్రోలు గణేష్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జి రాగంపేటలో "వికసిత్ భారత్" ప్రారంభం...



పెద్దాపురం, జులై 2, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండలం జి రాగంపేట గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వికసిత్ భారత్ కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభించారు. మండలానికి సంభందించి ఈ కార్యక్రమం మండల పరిషత్ అధికారి కెవి సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన గ్రామాలను సాధించేందుకు పచ్చదనం అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మొక్కలను నాటడం ద్వారా, వాటిని సంరక్షించడం ద్వారా గ్రామాభివృద్ధికి ప్రజలంతా తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శివరాజు చౌహన్ తిరుపతి జిల్లాలో ప్రారంభించిన వికసిత్ భారత్ కార్యక్రమాన్ని లైవ్లో టెలికాస్ట్ ఏర్పాటు చేయగా దానిని ప్రజలు వీక్షించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఎంపీడీవో సూర్యనారాయణ ప్రారంభించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వికసిత్ భారత జెఈ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలు సొమ్ము స్వాహా తో ఇద్దరు అరెస్ట్



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కూరాడ లో చిన్నం ప్రియ భారతి అను ఆమె కస్టమర్ సర్వీస్ పాయింట్ (బీసీ పాయింట్ ) ఏర్పాటు చేసి కురాడ -1, కురాడ -2, చినమామిడాడ గ్రామాలలో ఉన్న 74 స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా సంఘాలు) వారు పొదుపు, లోన్ సొమ్మును బీసీ పాయింట్ ద్వారా ఎస్ బి ఐ కు చెల్లింపు చేయగా, సదరు సొమ్ము చిన్నం ప్రియ భారతి ఆమె తల్లి మంగ కలిసి బ్యాంకుకు డిపాజిట్ చేయకుండా రు. 99,86,440/- తన సొంతానికి వినియోగించుకుని మోసం చేసిందని కాకినాడ డి ఆర్ డి ఏ సెర్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారైన జి శ్రీనివాసరావు ఇచ్చిన రిపోర్టు పై కరప పోలీస్ స్టేషన్లో కరప ఎస్ ఐ టి సునీత కేసు నమోదు చేసి, కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ బిందు మాధవ్ ఆదేశాలు మేరకు, కేసును దర్యాప్తు చేస్తూ, సదరు నేరానికి పాల్పడిన చిన్నం ప్రియ భారతిని , ఆమెకు సహకరించిన ఆమె తల్లి చిన్నం మంగ అను వారులను బుధవారం ఉదయం కరప మండలం, ఉప్పలంక గ్రామ శివారున కరప ఎస్ ఐ టీ సునీత అరెస్ట్ చేసి కాకినాడ స్పెషల్ జె ఎఫ్ సీ ఎం ఫర్ ప్రోహిబిషన్ ఉ ఎక్సజ్ కోర్టు ముందు హాజరు పరచగా, మేజిస్ట్రేట్ ఎం మాధవి ముద్దాయిలిద్దరికి 14 రోజులు రిమాండ్ విధించినారు.

# మూలపేట జెడ్పి పాఠశాలలో అడ్మిషన్స్ ఫుల్




యు కొత్తపల్లి జూలై 2(జి ఎస్ బి వార్త ) మూలపేట జిలాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్ధుల జాయినింగుకు ఖాళీలు లేవని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. 7,8,9,10, బైపిసి గ్రూపులకు సంబంధించి ప్రవేశానికి కాళీ లేదని విద్యార్థులు పూర్తిస్థాయిలో చేరారన్నారు. జిల్లాలోనే అత్యుత్తమ్మ ఫలితాలు సాధించిన మూలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు అత్యధికంగా చేరడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నో అడ్మిషన్ అనే బోర్డు ఏర్పాటు చేశారు. విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో కూడిన విద్యాబోధన, క్రమశిక్షణ విలువతో కూడిన విద్య, ఉచిత సౌకర్యాలతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్తమ విద్యా బోధన చేసే ఉపాధ్యాయులుతో విద్యాబోధన సాగడం వలన ప్రతి సంవత్సరంలానే విద్యార్థులు నూతన ప్రవేశానికి వస్తున్నారన్నారు.

# ఉప్పాడ కళాశాలకు సిబ్బంది నియామకానికి చర్యలు



యు కొత్తపల్లి జూలై 2(ని ఎస్ బి వార్త )ఉప్పాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత మూడు సంవత్సరాలుగా నెలకొన్న సిబ్బంది కొరత సమస్యకు పిఠాపురం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పరిష్కారం లభించిందని కొత్తపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు రావు అక్షయ్ తెలియ చేశారు. కళాశాలకు అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం కేటాయించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే నిర్ణయమని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో విద్యా రంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానా నాగు, గంటా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ దడాల సత్తిబాబు మృతి



యు కొత్తపల్లి జూలై 2(జి ఎస్ బి వార్త )పిఠాపురం నియోజక వర్గ రిపోర్టర్ గా సేవలు అందిస్తున్న దడాల సత్తిబాబు గురువారం మృతి చెందారు. దడాల సత్తిబాబు కొత్తపల్లి మండలం ఎండపల్లి పంచాయతీ జొన్నలగరువు గ్రామానికి చెందిన దడాల సత్తిబాబు అందరితోనూ స్నేహపూర్వకంగా ఉండేవాడు సత్తిబాబు బుధవారం అనారోగ్యంగా ఉండడంతో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు గురువారం చికిత్స పొందుతూ సత్తిబాబు మృతి చెందాడు. సత్తిబాబు మృతి చెందడం జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే సహచర జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.దడాల సత్తిబాబు జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో విశేష కృషి చేశారు. ఆయన సేవలను సహచరులు స్మరించుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. దడాల సత్తిబాబు తండ్రి ఎండపల్లి పంచాయతీ సర్పంచ్ గా పనిచేశారు సత్తిబాబు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని పలువురు ఆకాంక్షించారు. సత్తిబాబు మృతితో జొన్నలగరువు గ్రామం లో విషాద సాయిలు అలముకున్నాయి

# వోకేషనల్ ల్యాబ్స్, సైన్సు ల్యాబ్స్ పరిశీలించిన అడిషనల్ ప్రోజెక్ట్ కోఆర్డినేటర్ తనిఖీ



కరప (జిఎస్ బి వార్త) : కరప లో గురువారం కాకినాడ జిల్లా అడిషనల్ ప్రోజెక్ట్ కోఆర్డినేటర్ వి .వి .వి. సత్యనారాయణ నక్కా సూర్యనాయణ మూర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ను సందర్శించారు. పియమ్ నిధుల ద్వారా ఏర్పాటుచేయబడిన వోకేషనల్ ల్యాబ్స్, సైన్సు ల్యాబ్స్ ను పరిశీలించిరి తరువాత భవిత సెంటర్ సందర్శించి, అక్కడి విద్యార్థులతో మాట్లాడి, ఐ ఈ ఆర్ టీ లకు తగు సూచనలిచారు . వోకేషనల్ ఇన్స్ట్రక్టర్లకు సలహాలు సూచన ఇచ్చి, వీరితోపాటు,టీ ఏ సీ డి ఓ సమగ్ర శిక్ష సిబ్బంది, ముండల విద్యాశాఖంలకారులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు గ్రాసరీ పంపిణీ.



కాకినాడ **జూలై 2** లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో తొలి సేవా కార్యక్రమంగా బ్రాహ్మణులకు బియ్యంతో పాటు పప్పు దినుసులు (గ్రాసరీ) లను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు నేదునూరి అ నంతేశ్వర శర్మ కార్యదర్శి సత్తి రవి రెడ్డి, కోశాధికారి పి శివకుమార్ నేతృత్వంలో అతిథులుగా పాల్గొన్న ప్రముఖుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అతిథులుగా నగర పాలక సంస్థ కమిషనర్ సత్యనారాయణ, లైన్స్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ ఉమామహేశ్వర రావు, పి డి జి డాక్టర్ బాదం బాలకృష్ణ, మైలవరపు సత్యనారాయణ, పి డి జి ముంజలూరి విశ్వేశ్వరరావు చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సత్తి రవి రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ లయన్స్ ప్రతిపాదించిన నియమ నిబంధనలను క్లబ్ వ్యవస్థాపకులు పి డి జి ముంజనూరి విశ్వేశ్వరరావు నాయకత్వంలో వాటిని అమలు చేస్తూ సమాజ అవసరాలు దృష్టిలో పెట్టుకొని మరిన్ని సేవా కార్యక్రమాలను రూపకల్పన చేసి వాటిని కూడా నిర్వహించే విధంగా క్లబ్బు సభ్యులు సహకారంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని రవి రెడ్డి చెప్పారు. విద్యను ప్రోత్సహించే విధంగా మరియు వైద్య శిబిరాల తో పాటు స్పోర్ట్స్ కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్న ఆలోచన చేస్తున్నామని రవి రెడ్డి చెప్పారు .లయన్స్ డిస్ట్రిక్ట్ లో ఎలైట్ లైన్స్ క్లబ్ ప్రత్యేక గుర్తింపు ఉందని వాటిని పెంచే విధంగా ఈ సంవత్సరం అందరు సహకారంతో వినూత్న కార్యక్రమాలను చేపట్టదల్చామని రవి రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో కందాలం రవి, వడ్డాది ఆదిత్య ,సాగర్ ,మండలిక శాస్త్రి, రంగాభట్ల శ్రీనివాస్ ,చల్లా నిరంజన్ ,సుబ్రహ్మణ్యం ,నగరంలో ఉన్న పలువు లైన్స్ క్లబ్బులకు చెందిన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిష్యత్తులో పిల్లల అభివృద్ధికి మీరు తోడ్పడాలి : డా. మేడపాటి కృష్ణారెడ్డి




కాకినాడ **జూలై 2** : రోటరీ చేయూత భవన్ లో విద్య నభ్యశిస్తూ ఆశ్రయం పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగాక ఇలాగే పిల్లలను చేరదీసి వారి అభివృద్ధికి కూడా మీ వంతు సహాయ సహకారాలు అందించాల్సిందిగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డా. మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు. రోటరీ చేయూత భవన్ లో జరిగిన ప్రత్యేక సమావేశంలో మేడపాటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆశ్రయం పొందుతున్న విద్యార్థులందరికీ పరీక్ష అట్టలు పుస్తకాలను అందజేసి అభివృద్ధిలోకి రావలసిందిగా ఆశీర్వదించారు. క్లబ్ కార్యదర్శి వడ్డాది ఆదిత్య ,కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి తో కలిసి రోటరీ అన్నపూర్ణ డే ను రోటరీ చేయూత భవన్లో పిల్లలందరికీ స్వయంగా భోజనం వడ్డించారు. డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న ఈ విందు భోజనాన్ని స్పాన్సర్ చేశారు .అతిథులను రోటరీ చేయూత భవన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం రవి కుమార్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కాకినాడ జిల్లా చేయూత మహిళ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సహకారంతో చేయూత భవన్ లో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు .ఇక్కడ ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు దేవాలయం లాగా రోటరీ భవన్ ఉందన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలో సెంట్ పెర్సెంట్ ఉత్తీర్ణత సాధించడమే కాక కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాల నుకూడా సాధించారని వివరించారు. దేశ సేవ చేసే ఆర్మీ వంటి విభాగానికి కూడా మా విద్యార్థులు ఎంపిక అవడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని డాక్టర్ రవి ప్రస్తావించారు. ఇంతటి విద్యా ప్రగతి తో పాటు ఉపాధి ప్రగతి కూడా సాధించడానికి రోటరీ గోల్డెన్ జూబ్లీ సభ్యులు అందిస్తున్న సహాయ సహకారాలే కారణమని ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దందాను అరికట్టకపోతే ఉద్యమిస్తాం..

**-స్వతంత్ర జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్**



**రాజమహేంద్రవరం, జులై 02** : తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి, విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయని "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ బర్రే ఆనంద్ కుమార్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో పదిమంది సంబంధిత శాఖ, ఉన్నతస్థాయి అధికారులకు సమగ్ర న్యాయపరమైన వినతి పత్రాన్ని సమర్పిస్తూ జిల్లా స్థాయిలో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను బలవంతంగా పాఠశాలల్లోనే లేదా యాజమాన్యం సూచించిన దుకాణాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, షూస్, స్టేషనరీ, ఇతర విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని, మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నాయని, అలాగే వివిధ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 21ఎ, 38, 39(ఎఫ్) ప్రకారం ఉచిత విద్య అందించాల్సి ఉన్నా నిబంధనలు పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతి పాఠశాల తన ఆమోదిత ఫీజు నిర్మాణం, పుస్తకాల జాబితా, యూనిఫాం వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలని, తల్లిదండ్రులు తమకు నచ్చిన దుకాణంలో వాటిని కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ ఉందని స్పష్టంగా ప్రకటించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా పరిపాలనాధికారులు వెంటనే రెవెన్యూ, పాఠశాల విద్యాశాఖ, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులతో కూడిన జిల్లా స్థాయి ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లాలోని అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# డెంగ్యూ నివారణపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం, **జూలై 2** : డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవితో కలిసి డెంగ్యూ నివారణ అవగాహన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డెంగ్యూ నివారణలో పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణ ఎంతో కీలకమని అన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, వారానికి ఒకసారి 'డ్రై డే' పాటించడం, దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాప్తిని సమర్థంగా అరికట్టవచ్చని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారంతోనే డెంగ్యూ నియంత్రణ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కె.ఎన్. శ్రీనివాస్, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం చేనేత మరియు జౌళి శాఖ లో అభివృద్ధి అధికారి గా పనిచేస్తూ పదోన్నతిపై కాకినాడ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారిగా నియమితులైన కొమ్మిరెడ్డి సూరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# అంధకారంలో గణేష్ కాలనీ...

సామర్లకోట, జూలై 2, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణ శివారులోని గణేష్ కాలనీలో వీధిలైట్లు వెలగక కాలనీ అంతా అంధకారంలో నిండిపోయింది. గణేష్ కాలనీలో 5 వీదులతో కూడుకుని వందలాది కుటుంబాలు కాపురం ఉంటున్నారు. అక్కడ నివసించే ప్రజలందరూ అతి సాధారణ జీవనాన్ని కొనసాగించే ప్రజలు గానే ఉన్నారు. అయితే ఈ కాలనీలో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ను అనుకుని ఈ కాలనీ ఉన్నప్పటికీ అక్కడ విద్యుత్ దీపాలు వెలగక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వీధి దీపాల నిర్వహణ మున్సిపాలిటీకి ఉండగా నిర్వహణ లోపం కారణంగానే ఈ ఇబ్బంది ఏర్పడినట్లు స్థానికులు వాపోతున్నారు. పట్టణ శివారు ప్రాంతం కావడంతో విష సర్పాల బెడద ఉంటుందని అలాంటి ఇబ్బందుల నుంచి బయటపడేందుకు విద్యుత్ దీపాలను తక్షణమే పునరుద్ధరించాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

# పుష్కరాలకు సర్వాంగ సుందరంగా శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం

**- రూ.30 లక్షల సీజీఎఫ్ నిధులతో ప్రహరీ గోడ... అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన**

**- ఆర్యాపురం సత్యనారాయణస్వామి ఆలయం వద్ద పుష్కర పనుల పరిశీలన**



**రాజమహేంద్రవరం, జూలై 2 :** రానున్న గోదావరి పుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకుని రాజమహేంద్రవరం నగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా గోదావరి గట్టుపై వెలసిన క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో సీజీఎఫ్ నిధులు రూ.30 లక్షలతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణం, దేవస్థాన అభివృద్ధి పనులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం అభివృద్ధి పనుల నమూనాలను పరిశీలించిన ఎమ్మెల్యే వాసు పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు ప్రపంచ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు రాజమహేంద్రవరానికి విచ్చేసే మహత్తర ఆధ్యాత్మిక వేడుక అని పేర్కొన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాలు, ఘాట్లు, రహదారులు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నగరానికి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే ప్రాచీన ఆలయమని, ఆలయ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు పరిసరాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన వసతులు కల్పించే పనులు చేపట్టడం వల్ల పుష్కరాల సమయంలో మరింత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దేవాదాయ శాఖ, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అన్ని ఆలయాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద కొనసాగుతున్న పుష్కర అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తుల రాకపోకలకు అవసరమైన సౌకర్యాలు, ప్రహరీ, డ్రైనేజీ, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, పుష్కరాలకు ముందుగానే అన్ని పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పుష్కరాల నిర్వహణలో రాజమహేంద్రవరం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతోందని, భక్తులకు సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందకట్ల వీర వెంకట లక్ష్మీ, డైరెక్టర్లు సుందరపల్లి సత్యనారాయణ, పెదమల్లు రాధిక రాణి, అర్లపల్లి శ్రీనివాస్, పెద్దిరెడ్డి శ్రీ ధర్, ముత్య మహతి, ఖండవల్లి కిరణ్ కుమార్ (అర్చక ఎక్స్ అఫిషియో మెంబర్), పెదపూడి రాజబాబు కార్యనిర్వాహణధికారి, స్థానిక నాయకులు నల్లం శ్రీను, నిమ్మలపూడి గోవింద్, సప్పా వెంకట రమణ, మాటూరి సిద్ధు, పెంటపాటి సుభాష్, నల్లం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కు న్యాయవాదుల కృతజ్ఞతలు



రక్షణ చట్టంపై యువనేత నారా లోకేష్ కు న్యాయవాదుల కృతజ్ఞతలు నిరంతరం న్యాయ పరిరక్షణ కోసం కృషి చేసే న్యాయవాదులకు అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను ఏర్పాటు చేసే విషయమై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఫరూక్ తో చర్చలు జరిపి త్వరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు, యువ నేత, టిడిపి జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు తెలిపారు. యువగళం హామీలను వరుసగా అమలు చేస్తూ న్యాయవాదుల సంక్షేమం పైన కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్న రాష్ట్ర మంత్రి లోకేష్ న్యాయవాదుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని త్వరితగతిన తీసుకురావాలని, తమ చిరకాల స్వప్నాన్ని సాకారం చేయాలని ఆయన కోరారు.

# విమర్శించాలంటే ఆధారాలు ఉండాల్సిందే !



ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం రాజకీయాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. గడచిన కొన్ని దశాబ్దాలుగా ఈ దురలవాటు కొనసాగుతోంది. గత తరం రాజకీయ నేతలు అయితే సభ లోపల బయట కూడా సహేతుకమైన విమర్శలు చేసేవారు. వ్యక్తిగత విమర్శలకు ఆనాడు చోటు ఎక్కడా లేదు. ఒకరి మీద విమర్శలు చేయాలి అంటే ఎంతో కసరత్తు చేసి సభకు కానీ మీడియా ముందుకు కానీ నేతలు వచ్చేవారు. ఇపుడు అలా లేదు, బురద జల్లేసి పోతున్నారు. కాదు అని చెప్పడం కదుక్కోవడం ప్రత్యర్థుల వంతుగా మారింది. ఇది అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉంది. అంతే కాదు అనే వారు అన్నీ అంటూంటే పడే వారు పడాలా అన్నది కూడా ఒక ప్రశ్నగా ముందుకు వస్తోంది. ఇక టెక్నాలజీ పెరిగి సోషల్ మీడియా అన్నది అందుబాటులోకి వచ్చింది. ప్రతీ వారి జీవితంలో సోషల్ మీడియా ఒక భాగం అయిపోయింది. అందువల్ల దానిని ఎవరూ కాదనలేని పరిస్థితి. అయితే సోషల్ మీడియా వేదికగా చేసుకుని చాలా మంది నయా అవతార్ ఎత్తేస్తున్నారు. తామే ఉద్ధారకులుగా మారిపోతున్నారు. ఎవరిని పడితే వారిని విమర్శిస్తూ తమ అతిని చూపిస్తున్నారు. అయితే ప్రతీ దానికీ ఎవరూ జవాబు చెప్పలేరు, అందరినీ పట్టి బంధించలేరు. అందుకే ఇపుడు సోషల్ మీడియాలో చాలా మందికి ఇది ఒక అవకాశంగా మారుతోంది. విచ్చలవిడిగా అనేక మంది సోషల్ మీడియా సాధనంగా రాజకీయ నేతల మీద సెలబ్రిటీల మీద ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారు. ఇవి హద్దులు మీరుతున్నాయి. దాంతో ఎక్కడో ఒకచోట అడ్డుకట్ట వేయాల్సిన అవసరం అయితే ఉంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో వ్యాఖ్యలు వ్యాఖ్యానాల మీద ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక సందేశం ఇచ్చారు. సోషల్ మీడియా అనేది ఇప్పుడు మన రోజువారీ జీవితం లో ఒక భాగమైపోయిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన అభిప్రాయాలను చెప్పడానికి, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఒకరితో ఒకరు అనుసంధాన మవ్వడానికి అలాగే ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి కూడా సోషల్ మీడియా ఇది ఒక శక్తివంతమైన వేదిక అని పవన్ వ్యాఖ్యానించారు. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది మన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన గుర్తు చేశారు. అలా ఆ హక్కును తాను గౌరవిస్తానని పవన్ పేర్కొన్నారు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా గౌరవిస్తుందని చెప్పారు. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది పూర్తిగా అపరిమితమైన హక్కు కాదు అని పవన్ ఇక్కడ చెప్పడం విశేషం. దానికి కొన్ని పరిమితులు ఉన్నాయి అని వివరించారు. ఒకరి హక్కులను మరొకరు ఉల్లంఘించే స్థాయికి వెళ్ళినప్పుడు చట్టపరమైన పరిణామాలు తప్పవు అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ఈ దిశగా పవన్ ఇచ్చిన సందేశం బాగుంది, ఆహ్వానించదగినది అని అంటున్నారు. అదే సమయంలో కేవలం సోషల్ మీడియాలో మాత్రమే కాకుండా మెయిన్ స్ట్రీం మీడియాలోనూ ఈ తరహా ఆధారాలు లేని కథనాలు వస్తున్నాయి, వాటికి కూడా కెళ్లెం వేయాల్సిన అవసరం ఉంది, అంతే కాదు రాజకీయ పార్టీల నేతలు కూడా ప్రత్యర్థులను విమర్శించేటపుడు చాలా సందర్భాలలో హద్దులు దాటుతున్నారు. అది మంచి విధానం కాదని తెలిసినా కూడా హైప్ క్రియేట్ చేయడం కోసం చేస్తున్నారు. ఒకరి మీద విమర్శలు చేసినపుడు తగిన ఆధారాలు లేకపోతే అది నేరమే అవుతుంది. పౌరులు అయినా రాజకీయ నేత అయినా ఇదే నిబంధన ఉంటుంది. అందువల్ల ఎంతటి వారు అయినా విమర్శలు చేయడమే హక్కుగా భావించరాదు, ప్రభుత్వం అంటే అందరిదీ, నిర్మాణాత్మకమైన సూచనలు చేయవచ్చు, ప్రత్యర్థులను విమర్శించేటపుడు వారి పనితీరు మీద విమర్శలు చేయవచ్చు, అంతకు మించి వ్యక్తిగత దూషణలు అసలు పనికి రావు, ఎందుకంటే వారు సమాజంలో తమ పని ద్వారా మాత్రమే బాధ్యులు అవుతున్నారు. అంతకు మించి వారి వ్యక్తిగతాలు అనవసరం. ఈ విషయంలో వీలుంటే కచ్చితమైన నిబంధనలు లేదా మరింత పదునైన చట్టాలని రూపొందించాల్సిన అవసరం ఉందనే భావన సర్వత్రా బలపడుతోంది.

## నా వెంట నడిచిన వారిని ఎప్పటికీ మరిచిపోను: మంత్రి లోకేశ్

అమరావతి : తన యువగళం పాదయాత్రలో వెంట నడిచిన తెలుగుదేశం కార్యకర్తలను ఎప్పటికీ మరిచిపోనని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం తిరుపతిలో జరిగిన కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను లోకేశ్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో యువగళం బృంద సభ్యులను ఆప్యాయంగా పలకరించిన ఆయన, పాదయాత్ర రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సుమారు 15 నిమిషాల పాటు కార్యకర్తలతో లోకేశ్ ముచ్చటించారు. యువగళం విజయవంతం కావడంలో టీడీపీ కేడర్ పాత్ర కీలకమని ప్రశంసించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎదురైన అణచివేతలు, ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. 'కార్యకర్తే అధినేత' అనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ కేడర్ సాధికారతకు నిరంతరం కృషి చేస్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేశ్ పేర్కొన్నారు. ఏపీలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా జాబ్ క్యాలెండర్ విడుదల, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, కానిస్టేబుల్ నియామకాలు వంటి అంశాల్లో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా యువగళం ద్వారా ఏర్పడిన బంధం శాశ్వతమని, కార్యకర్తలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని మరోసారి స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల బీఎల్ఏలు చురుకుగా పాల్గొనాలి

**క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి -- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, జూలై 0 :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుకుగా పాల్గొని ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. గురువారం బొమ్మూరు కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. వెబ్నార్ ద్వారా నియోజక వర్గాల ఎలెక్టోరల్ నమోదు అధికారులు, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, బీఎల్ఏలు చురుకుగా పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ సంతృప్తికరంగా సాగుతోందని, కొంతమంది బీఎల్ఏలు క్రియాశీలకంగా లేకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో పురోగతి మందగిస్తోందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమ బీఎల్ఏలను మరింత చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎల్వోలు విధుల నిర్వహణలో ఎక్కడైనా సహకరించకపోవడం లేదా ఇతర సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో తమ చిరునామాల్లో అందుబాటులో లేని ఓటర్లను గుర్తించడంలో బీఎల్వోలకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను నిర్దేశిత సమయంలో డిజిటైజేషన్ చేసి డేటా ప్రక్రియను పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు లేదా సమస్యలు ఉన్నట్లయితే వాటిని డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణకు ముందే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. దీంతో వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎస్ఐఆర్ ప్రక్రియలో అనపర్తి నియోజకవర్గంలో 41.91 శాతం, మండపేటలో 55.41 శాతం, రాజానగరంలో 36.13 శాతం, రాజమహేంద్రవరం సిటీలో 21.13 శాతం, రాజమహేంద్రవరం రూరల్‌లో 28.15 శాతం, కొవ్వూరులో 39.90 శాతం, నిడదవోలులో 38.71 శాతం, గోపాలపురంలో 35.65 శాతం మేర ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజ్ అయ్యాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,72,593 ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజ్ కాగా, ఇది 36.42 శాతం పురోగతిని సూచిస్తోందని వెల్లడించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు), ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు (ఈడీటీలు), తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి టి. దేవానందన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ టి. రామారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి పి. విజయకుమార్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# శాంతి భద్రతల పరిరక్షణలో అట్టర్ ఫ్లాప్..

**రాజమహేంద్రవరం, జూలై 2 :** కూటమి ప్రభుత్వ పాలనలో రాజమహేంద్రవరంలో శాంతి భద్రతల పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ఎమ్మెల్యేగా ఉన్న మీరే గన్ లైసెన్సు తీసుకుంటున్నట్టు చెబుతున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నూజివీడు పరిశీకులు, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు నిలదీసారు. ఇటీవల కురిసిన చిన్న వర్షానికే నగరం మొత్తం జలమయం అయ్యిందని, కంబాచెరువులో చేపల పెంపకం దారులు డ్రైనేజీ నీరు రాకుండా ఇసుక బస్తాలు అడ్డుకట్టగా వేయడంతోనే తుమ్మలావ, ఆర్యాపురం తదితర ప్రాంతాలు నీటమునిగాయని ఆరోపించారు. వారి చేపలు చనిపోతాయనే ఆలోచించారే తప్ప పల్లపు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజల పరిస్థితికి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కార్పొరేషన్ కమీషనర్ అలసత్వం, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఎదురైందని విమర్శించారు. వెంటనే ఈ ఘటనకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. సాక్షాత్తూ ఎమ్మెల్యేనే నిఘా వర్గాల హెచ్చరికలతో గన్ లైసెన్స్ తీసుకుంటే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయనడానికి అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు. మీకు అంతగా భద్రత కావాలంటే గన్‌మెన్ల సంఖ్యను 2 ప్లస్ 2కి పెంచుకోవాలని సూచించారు. వైసిపి పాలనలో ఇటువంటి అరాచకాలు ఎప్పుడు జరగలేదని కూటమి అధికారంలోకి వచ్చిన తరువాతనే జరుగుతున్నాయన్న విషయాన్ని గ్రహించాలన్నారు. వైసిపి నాయకులపై తప్పుడు కేసులు బనాయించి బైండోవర్ చేస్తున్నారని, రెండు కేసులు మాత్రమే ఉన్న బీసీ నాయకుడు పీతా రామకృష్ణపై 40వ డివిజన్‌లో జరిగిన ఘటన నేపథ్యంలో తప్పుడు కేసు పెట్టి పిడి యాక్ట్ ప్రయోగించడం మీవల్లనే జరిగిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వాసుపత్రిలో రెండు, మూడు అంతస్తుల్లో సైతం కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నా సరైన విచారణ చేయడం లేదన్నారు. ప్రభుత్వాసుపత్రిలో జయంతి అనే మహిళ వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా చనిపోతే తుతూ మంత్రంగా విచారణ చేసి మళ్లీ పోస్టింగు ఇచ్చేసారని ఆరోపించారు. ఆమె వైద్యురాలి నిర్లక్ష్యం వల్లనే చనిపోయిందని అప్పటి సూపరింటెండెంట్ విచారణ ద్వారా నిర్ధారించారని తెలిపారు. జగన్ హయాంలో నాడు-నేడుతో అందంగా అభివృద్ధి చేసిన పాఠశాలల్లో విద్యార్థులకు మంచి మార్కులు వస్తే అది కూడా మీ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. అసలు గోదావరి పుష్కరాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్ని నిధులు వచ్చాయి? వాటిని ఎక్కడ ఏ విధంగా ఖర్చు చేస్తున్నారో చెప్పగలరా అని సవాల్ విసిరారు, రివర్ ఫ్రంట్, రైల్వే స్టేషన్ అభివృద్ధికి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ నిధులు తెస్తే ఆ పనులు ఇంకా పూర్తి చేయలేక అపసోపాలు పడుతున్నారని విమర్శించారు. నగరంలో రాజకీయ పార్టీలు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు ఎందరో ఉన్నారని వారితో ఒక సమావేశం నిర్వహించి గోదావరి పుష్కరాలపై సలహాలు, సూచనలు తీసుకుంటే మీకే మంచిదన్నారు. రివర్ ఫ్రంట్ పనులతో పాటు దివాన్ చెరువు వంతెన నిర్మాణ పనులు ఏడాడిలో పూర్తవుతాయన్న గ్యారంటీ లేదన్నారు. సిఎంఆర్ఎఫ్ సహా అన్ని అంకెల గారడీయే తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు.




Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.